THE ANDHRA PATRIKA - MADRAS.

# ఆంధ్రపత్రిక

6 పేజీలు వెల 1 అణా. హాఫ్ 0-1-2.

Regd. No. M. 118 సంపుటం 39. సంచిక 345 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శనివారము 21-3-1953

మద్యనిషేధంలో తొందరపాటు కూడదని హైద్రాబాద్ మంత్రి అభిప్రాయం
—4 వ పేజీ

గుంటూరులో నీటి ఎద్దడి: ప్రభుత్వానికి కాశేశ్వరరావుగారి విజ్ఞప్తి
—3 వ పేజీ

# మద్రాసురాష్ట్ర సిబ్బంది విభజనపై కేంద్ర ఉన్నతాధికారి అధ్వర్యం

## నిజాం నవాబు ఆస్తుల పరిశీలన

### సంస్థానాలశాఖ కార్యదర్శి రాక

సికిందరాబాదు, మార్చి 19: కేంద్రప్రభుత్వ సంస్థానాలశాఖ కార్యదర్శి వి. ఎస్. వెంకటాచారి గారు నిన్న ఇక్కడికి వచ్చారు. ...

## వాంచూ నివేదికపై భారతప్రభుత్వం చర్చ: త్వరలోనే ప్రజాసభలో నిర్ణయం ప్రతిపాదన

### ఆంధ్ర ఆర్థిక వ్యవహారాల పరిశీలనపట్ల కేంద్ర ఖజానాశాఖ అజ్మాయిషీ సూచన

న్యూఢిల్లీ, మార్చి 19: ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని గురించి కేంద్రప్రభుత్వపు నిర్ణయం మార్చి 27 లోగా ప్రజా సభలో ప్రకటించబడుతుందని తెలుస్తోంది. మార్చి 27 నాడు ప్రధానమంత్రి బర్మా భారతసరిహద్దుల పర్యటనకు వెళ్తారు. కాబట్టి ప్రకటన అంతకుముందే అనగా మార్చి 26 నాటికే జరగవచ్చును.

నేడు ఉదయం 10-30 నుంచి రెండుగంటలకుపైగా కేంద్రమంత్రివర్గం వాంచూ నివేదికను తిరిగి చర్చించి, ఆ నివేదికను దాదాపు పూర్తిగా త్రోసిపుచ్చారు.

ప్రస్తుతం మద్రాసు ప్రభుత్వంలోవున్న ముగ్గురుకార్యదర్శులను ఒకవంతుగా నియమించి వారిచేత ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలమధ్య ఉద్యోగుల పంపిణీ చేయించడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. శ్రీ చందూలాల్ త్రివేదీ ఈ పంపిణీకి అజ్మాయిషీ వహిస్తారనికూడా వినవస్తున్నది. భారతప్రభుత్వ ఆర్థికశాఖ ఆంధ్రరాష్ట్ర ఆర్థిక విభజనను పరిశీలించి కావలసిన ఏర్పాట్లు చేస్తుందట.

హైకోర్టుశాఖవారు ఆంధ్ర రాజధాని మద్రాసులో ఉండరాదని, హైకోర్టు మాత్రం మద్రాసులో ఉండవచ్చునని సూచించారు.

శాని రాజధానిగా ఉండ ... హైకోర్టు మాత్రం ఎందుకు ... ఉండాలనే భావంతో ఆ ... కెంటినీ ముక్కెనా ఆంధ్ర పట్టణంలోకాని ... పెట్టాలని నిర్ణయించినట్లు విదితమవుతున్నది. ఆంధ్రనాయకుల ... కొని నీటి విషయమై కేంద్రం తగునిర్ణయం తీసుకుంటుంది.

### బళ్ళారిజిల్లా భవిష్యత్తుపై ప్రత్యేక ఉన్నతాధికారి?

## అమెరికా ఈజిప్టుల ఒప్పందం

(బూపూర చక్రవర్తి ప్రజాశిక్షణ కేంద్రం సహాయం)

కైరో, మార్చి 19: ...

## రష్యా శాంతి సూచనల పరిశీలన

### ఐజెన్ హోవర్ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 19: రష్యా శాంతి సూచనలను ... అమెరికా ... ఐజెన్ హోవర్ ...

## ప్రజాప్రాతినిధ్య చట్టసవరణ ఉపసంఘం

మద్రాసు, మార్చి 20: ...

## 'ఆంధ్రరాష్ట్ర నిర్మాణం అక్టోబరు నాటికి కాలహరణం లేకుండా జరుగుతుంది'

### రాష్ట్రవిభజన వాయిదా వెయ్యాలని చూడడంలేదని అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

### నిరంతర క్షామపీడిత ప్రాంతాల నిర్వహణ తప్పుతున్నదని రాజాజీ

మద్రాసు, మార్చి 19: "ఆంధ్రరాష్ట్ర నిర్మాణం మటుకు అక్టోబరునాటికి కాలహరణం లేకుండా జరిగిపోగలదు. నేను ఏమీ దానికి అడ్డుపడలేదు. పడను. రేపు విడిపోతే నన్నా సంతోషపడేవారు మరొకరు వుండరు. కాని అది సాక్ష్యమా? మద్రాసుమటుకు తాత్కాలిక రాజధానిగా ఉండటంకూడా మంచిదిగాదనీ, ఈవిభజన అత్యంతమైత్రితో అత్యంత సుహృద్భావంతో జరిగిపోగలదని ఆశిస్తున్నాను," అని మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారి గారు ఇవాళ మధ్యాహ్నం మద్రాసు అసెంబ్లీలో బడ్జెటు చర్చలో పాల్గొంటూ చెప్పారు.

### ఆంధ్ర రాష్ట్రం

### కమ్యూనిస్టులు

(3 వ పేజీ చూడుడు)

## ఆయుధ విసర్జనపట్ల పశ్చిమరాజ్యాల ధోరణి

### సమితి రాజకీయ సంఘంలో సోవియట్ ప్రతినిధి విమర్శ

సమితి, మార్చి 19: ఆయుధ విసర్జనకు పశ్చిమరాజ్యాలే ప్రతిబంధకమవుతున్నాయని సోవియట్ రష్యా నేడు ఆరోపించింది. ...

## కౌన్సిల్ సభ్యత్వ ఉపఎన్నికలు

మద్రాసు, మార్చి 20: ...

## 'కాంగ్రెస్‌తో సహకారం ఆలోచన విరమించలేదు'

### సంభాషణల అధ్యాయం ప్రస్తుతానికి మాత్రమే ముగిసిందని జయప్రకాశ్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 19: కాంగ్రెసు ప్రజాసోషలిస్టు పార్టీలమధ్య సహకారాన్ని నెలకొల్పే విషయమై తనకూ పండిట్ నెహ్రూకు జరిగిన సంప్రతింపులు భగ్నమైపోయాయనడం సరికాదని, ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఈ రోజిక్కడ పత్రికాప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ స్పష్టంచేశారు.

"సంభాషణల అధ్యాయం ప్రస్తుతానికి ముగిసిపోయింది. కాని సహకారాన్ని సాధించాలనే ఆలోచన విరమించబడలేదు. ఆ ఆలోచన కార్యరూపం తాల్చడానికి యింకా పరిస్థితులు పరిపక్వదశకు రానట్టు కనిపిస్తున్నవి." అని జయప్రకాశ్ విశదీకరించారు.

(2 వ పేజీ చూడుడు)

## టర్కీలో భూకంపం

### 420 మంది దుర్మరణం

అంకారా, మార్చి 19: ... 420 మంది చని పోయారనీ, 300 మంది గాయపడ్డారనీ తెలుస్తున్నది. ...

## ఇండియా పాకిస్తాన్ల వాణిజ్య ఒప్పందం

### జనపనారపై లెవీరద్దుకు కరాచీ సమ్మతి: ఢిల్లీలో నాల్గురోజుల చర్చల పర్యవసానం

న్యూఢిల్లీ, మార్చి 19: జనపనార, బొగ్గు, సినిమా ఫిలిం ... ఇండియా పాకిస్తానుల ... ఒప్పందం ... 1953 మార్చి 25 ...

## సమితి కార్యదర్శిగా విజయలక్ష్మి అభ్యర్థిత్వానికి మండలి తిరస్కృతి

సమితి, మార్చి 19: సమితి ప్రధాన కార్యదర్శి పదవికి శ్రీమతి విజయలక్ష్మి అభ్యర్థిత్వాన్ని భద్రతామండలి తిరస్కరించింది ...

## కేంద్రం సహాయం కావాలి

## గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ చైత్ర శు॥ సప్తమి
1953 సం॥ మార్చి 21 శనివారం
శు॥ సప్తమి రా 1-23 రోహిణి ప 9-50
వర్జ్యం ప 8-39 ల 5-19 కు.
శు॥ అష్టమి మార్చి 22 ఆదివారం
ఆ॥ అష్టమి రా 2-12 మృ ప 10-44
వర్జ్యం రా 7-44 ల 9-27 కు.


# ఆంధ్రపత్రిక

ఒకరు శేయని యొనరించిన నరవర
యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము
పరమధర్మపథముల కెల్లన్-(మహాభారతము)

శ్రీ విజయ సం॥ చైత్ర శు॥ సప్తమి
శనివారం


## నాయకుని ఎన్నిక

రాష్ట్ర అసెంబ్లీ ఆంధ్ర కాంగ్రెస్‌పక్ష నాయకుని ఎన్నికలో ప్రదర్శితమైన ఐకమత్యము, ఏకాభిప్రాయము సుస్థిరము కాగలవని ఆశించుచున్నాము. రాష్ట్ర నిర్మాణ సందర్భంలో అసెంబ్లీ ఆంధ్ర కాంగ్రెస్ పక్ష నాయకుడుగా ఎవరు ఎన్నికైనారన్నది చాలా ముఖ్యమైన విషయం. కాని నూతన రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా, రాష్ట్రాభివృద్ధి సాధనకు జరుగవలసిన సమష్టికృషి దృష్ట్యాకూడా నాయకుడుగా ఎవరు ఎన్నికైనారన్న దేగాక ఆ ఎన్నిక జరిగిన విధంకూడా అత్యంత ప్రధానమే.

ఈ విషయాలన్నింటినీ గుర్తించే అసెంబ్లీ ఆంధ్రకాంగ్రెస్ సభ్యులు శ్రీ సంజీవరెడ్డిగారిని ఎన్నుకున్నారు. ఈ విధంగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు శ్రీ సంజీవరెడ్డిగారికి మా అభినందనలు. ఈ క్లిష్ట సమయంలో నాయకత్వం వహించిన వీరికి అన్ని పక్షాల సహకారం లభించగలదని, వీరందరి సహాయ సహకారాలతో నూతనరాష్ట్రాన్ని వారు గట్టి పునాదులపై ఏర్పాటు చేయగలరనుటకు సందేహం లేదు.

ఏ స్వల్ప విషయంలోనూ మనం ఏకాభిప్రాయానికి రాలేమని, మనలో ఐకమత్యము లేదని ప్రతివారూ మనలను అపహాస్యం చేస్తూనే వున్నారు. మనం రాష్ట్రం కోరినా, ప్రాజెక్టులను అడిగినా అధిష్ఠానవర్గం వారు మన అనైక్యతను సాకుగా తీసుకొని ఇంతవరకు అన్నింటినీ వాయిదా వేస్తూ రావడం జరిగింది. రాష్ట్రనిర్మాణం ఇంతకాలం వాయిదాపడుతూ రావడానికి ఆంధ్రనాయకులు ఒక అభిప్రాయానికి రాలేకపోవడమే కారణమని కేంద్రప్రభుత్వం చెప్తూ వచ్చింది. మన బలహీనతను మనం గుర్తించకపోలేదు. ఐకమత్యాన్ని సాధించడానికి క్రిందటి పదిసంవత్సరాలుగా ప్రయత్నాలు జరుగుతూనే వున్నవి. ముఖ్యంగా శాసనసభల ఎన్నికలు పూర్తి అయినప్పట్నుంచీ ఆంధ్రనాయకులలో ఐకమత్యాన్ని సాధించడానికి తీవ్రంగా ప్రయత్నాలు జరుగుతూ వున్నవి. ఇప్పటికి ఆ ప్రయత్నాలు ఫలోన్ముఖమై నిల్చుకన్పిస్తున్నవి.

అసెంబ్లీ ఆంధ్ర కాంగ్రెస్ పక్ష నాయకత్వానికి పోటీ లేకుండా శ్రీ సంజీవరెడ్డిగారు ఎన్నిక కావడంలో ఆంధ్ర నాయకులమధ్య సంపూర్ణమైన ఐకమత్యం కుదిరిందని మేము ఊహా పడటం లేదు. ఎన్నికైన శ్రీ సంజీవరెడ్డిగారుగాని, ఏకగ్రీవ ఎన్నికకు తోడ్పడిన శ్రీ శంకరరెడ్డిగారుగాని అలా భావించడం లేదు. కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు, కృషికార్ లోక్ పార్టీలమధ్య ఏకాభిప్రాయాన్ని సాధించవలసివున్నదని, ఈ నాయకులమధ్య ఐకమత్యం పెంపొందవలసి వున్నదని, అందుకు అందరూ కృషిచేయాలని శ్రీ సంజీవరెడ్డిగారు, శ్రీ శంకరరెడ్డిగారు ప్రకటించారు. అసెంబ్లీ ఆంధ్రకాంగ్రెస్‌పక్షం తన నాయకుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంవల్ల కాంగ్రెస్ పక్షం ఇతర పక్షాల సహకారాన్ని సంపాదించడానికి తదేకదీక్షతో కృషి చేయడానికి వీలుకల్గింది. అట్టి కృషి ఫలించడానికి అత్యంత అనుకూలమైన పరిస్థితులు ఏర్పడినవి. శుభప్రదమైన ఈ పరివర్తనకు కారకులైన అసెంబ్లీ ఆంధ్ర కాంగ్రెస్ సభ్యులకు, శ్రీ శంకరరెడ్డిగారికి మా అభినందనలు.

ఆంధ్రరాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడాలంటే, కాంగ్రెసు-ప్రజాసోషలిస్టు, కృషికార్ లోక్ పార్టీలుకలసి నూతన రాష్ట్రపరిపాలనా బాధ్యతలను స్వీకరించవలసి వుంటుంది. ఈ విధమైన రాష్ట్రీయ ప్రభుత్వ స్థాపన సాధ్యమేనని శ్రీ జయప్రకాశ నారాయణ్ చేసిన పత్రికా ప్రకటన, ఆచార్య రంగా, ప్రధానమంత్రి నెహ్రూతో జరిపిన సంప్రదింపులు సూచిస్తున్నవి. అసెంబ్లీలోని కృషికార్ లోక్ పార్టీ సభ్యులు అసెంబ్లీ కాంగ్రెసు పక్షంలో సంయోగసభ్యులుగ వుంటారని, ప్రభుత్వనిర్మాణంలోనూ, నిర్వహణలోనూ కాంగ్రెస్ పక్షంతో సహకరించగలరని తెలుస్తున్నది. ప్రజాసోషలిస్టు పార్టీ వైఖరిని గురించి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వివరించక పూర్వమే శ్రీ ప్రకాశంపంతులుగారు విస్పష్టంచేసి యున్నారు. ఇటీవల ఆంధ్రదేశ పర్యటనలో పంతులుగారు నూతన రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడవలసిన అవసరాన్ని వక్కాణించారు. కాంగ్రెస్‌లో చేరిపోవడం వుండదుగాని కాంగ్రెస్ పక్షంతో సహకరించడం అత్యంత సంభవమని ప్రకాశం పంతులుగారు సూచించారు. వీటన్నింటిన్నిబట్టి అధిష్ఠానవర్గం ఆశించిన సుస్థిర ప్రభుత్వ స్థాపన సుసాధ్యమని స్పష్టమౌతున్నది కనుక అధ్యక్షుని పాలనలో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కావడంగురించిగాని, రాష్ట్రం ఏర్పడగానే అసెంబ్లీకి ఎన్నికలు జరపడంగురించిగాని ఆలోచించవలసినపని లేదు.

శ్రీసంజీవరెడ్డిగారు అసెంబ్లీ ఆంధ్రకాంగ్రెస్ పక్ష నాయకుడుగా సుస్థిర ప్రభుత్వస్థాపనకేగాక, రాష్ట్ర సత్వరనిర్మాణానికి, రాష్ట్ర అవతరణ ఒడుదుడుకులు లేకుండా జరగడానికి కూడా ప్రయత్నించవలసివుంది. శ్రీసంజీవరెడ్డిగారు 1949-50 సంవత్సరంలో విభజనసంఘ సభ్యులుగావుండి రాష్ట్ర విభజన వ్యవహారాల్లో అనుభవాన్ని పొందారు. తిరిగి ఈసంవత్సరం న్యాయమూర్తి శ్రీ వాంఛూ ఆంధ్రరాష్ట్రం గురించి నివేదికను సమర్పించడానికి ప్రదేశ కాంగ్రెసు సంఘం ఏర్పాటుచేసిన ఉపసంఘ సభ్యులుగా ఉన్నందువల్ల రాష్ట్రంలో ఆంధ్రుల వాటాకు సంబంధించిన యావత్తు వివరాలను తెలుసుకున్నారు. కనుక, మదరాసు రాష్ట్ర విభజన సందర్భంలో యావదాంధ్రుల తరఫున వ్యవహరించగలవారు శ్రీ సంజీవ రెడ్డి గారు.

ఇక, రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా చూచినా అసెంబ్లీ సభ్యులనిర్ణయం అన్ని విధాలా సముచితమైనదేనని చెప్పవచ్చు. శ్రీ సంజీవరెడ్డిగారు, ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షుడుగా తిరిగి ఎన్నికైనప్పట్నుంచీ, రంగాగారి వర్గమును తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకురావడానికి, ప్రజాసోషలిస్టు కాంగ్రెస్ పక్షాల మధ్య సన్నిహితసంబంధం ఏర్పరచడానికీ ప్రయత్నిస్తూనే వున్నారు. శ్రీ సంజీవరెడ్డిగారు నాయకుడుగా ఎన్నికైనవెంటనే తమ ఈ ప్రయత్నాల సాఫల్యానికి అందరి సహాయ సహకారాలనూ అభ్యర్థించారు. అట్టి కృషికి తాము తోడ్పడగలమని శ్రీ శంకరరెడ్డిగారు చెప్పారు. శ్రీ సంజీవరెడ్డిగారు ప్రకటించినట్లు ఐకమత్యం ఏ ఒక్కరి కృషివల్లా సాధ్యంగాకపోవచ్చు. కాంగ్రెస్‌లో ఏర్పడిన ఈ ఐకమత్యాన్ని సుస్థిరంచేసుకొని, అందరూ అఖిలపక్ష ఐకమత్యానికి కృషిచేయవలసియున్నది. శ్రీ సంజీవరెడ్డిగారు అందరి సహాయ సహకారాలతో జరిపే ఈకృషి ఫలప్రదం కాగలదని ఆశిస్తున్నాం.

### రాష్ట్రము-రాజధాని

అక్టోబరునాటికి ఆంధ్ర ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడుతుంది. ఈ లోపునే రాష్ట్రానికి సంబంధించిన అన్ని వ్యవహారాలూ పరిష్కారం కావాలి. కేంద్ర ప్రభుత్వం వాంఛూ నివేదికను, రాష్ట్ర రాజధాని, హైకోర్టులకు సంబంధించినంతవరకు, త్రోసిరాజనడంవల్ల మన బాధ్యతలు అధికమైనవి. మనము పరిష్కరించుకోవలసిన సమస్యలు క్లిష్టమైనవి. తాత్కాలికంగా అయినా ఆంధ్ర రాజధాని మద్రాసులో వుండేందుకు వీలుకాదని కేంద్రప్రభుత్వం నిశ్చయించింది. అంత సులభంగా ఆంధ్రరాష్ట్రంలోనే తాత్కాలిక రాజధానిని ఎక్కడ ఏర్పాటుచేయాలో నిర్ణయించలేకపోయింది. న్యాయమూర్తి శ్రీ వాంఛూ తాత్కాలికంగా ఆంధ్ర రాజధానిని విశాఖపట్నంలో ఏర్పాటు చేయవచ్చునని సూచించారు. తాత్కాలిక రాజధానిగా నెల్లూరు ఎక్కువ ఉపయోగకరంగా వుంటుందని మద్రాసు ప్రభుత్వం సూచించినట్లు తెలుస్తున్నది. ఆంధ్రరాష్ట్రం విడిపోయినా మద్రాసుకు నష్టం రాకుండావుండాలనే ఆశతో మద్రాసుప్రభుత్వం ఈ సూచనను చేసివుండవచ్చు. రాజధాని మద్రాసులో వున్నందువల్ల ప్రాప్తించే ప్రయోజనాలు లేకుండా వున్నందువల్ల వచ్చే నష్టాల్ని భరించడానికి ఆంధ్రులు ఎన్నటికీ అంగీకరించరు.

కేంద్రప్రభుత్వం ఈ రెండు సూచనలలో ఏది ఉత్తమమో, ఏది ఆంధ్రులకు సమ్మతమో నిర్ణయించుకోలేక పోయినట్లు కన్పిస్తుంది. మద్రాసు ప్రభుత్వ సూచన చూపులకు ఆకర్షవంతంగావున్నా ఆచరణ సాధ్యంగాదని ఇదివరకే స్పష్టంచేశాం. కేంద్రప్రభుత్వంకూడా తొలి ఆలోచనను విరమించుకున్నట్లు కన్పిస్తుంది.

ఇప్పుడు అసెంబ్లీ ఆంధ్ర సభ్యుల అభిమతాన్ని తెలుసుకొని ఆ ప్రకారం రాజధాని, హైకోర్టులను ఏర్పరచడం న్యాయమని కేంద్రప్రభుత్వం గ్రహించినట్లు కన్పిస్తున్నది.

రాష్ట్రనిర్మాణానికి సంబంధించి సమస్త వ్యవహారాలనూ నిర్వహించడానికి నియమింపబడే ప్రత్యేకాధికారి శాసనసభ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకుంటారు. అయితే ఈలోపున అసెంబ్లీ ఆంధ్రకాంగ్రెస్ సభ్యులు రాజధానిని గురించి చర్చించనున్నారు. వారు ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలించినా ఒక నిర్ణయానికి రారని, రాజకీయాలకు అతీతమైన అన్ని పక్షాలకూ, వర్గాలకూ, ఆంధ్రులందరికీ సంబంధించిన రాజధాని సమస్యపై ఇతరుల భావాలుకూడా గ్రహించిగాని ఒక నిర్ణయానికి రారని విశ్వసిస్తున్నాం.

రాష్ట్రం ఎంత ముఖ్యమైనదో రాజధానికూడా అంత ముఖ్యమైనదే. రాష్ట్ర, రాజధానీ సమస్యలను ఒకే దృష్టితో పరిశీలించి పరిష్కరించాలి. తొందరపాటు నిర్ణయాలుగాని, అసాధారణ ఆలోచనలుగాని జరిగిన, అట్టి నిర్ణయాలు, ఆలోచనల నుంచి ఉత్పన్నమయ్యే విషఫలితాలను తరతరాలుగా మనం అనుభవించవలసివుంటుంది. సుస్థిర ప్రభుత్వ నిర్మాణంలో కాంగ్రెస్ పక్షం ఇతర పక్షాల సహాయ, సహకారాన్ని పొందడానికి ప్రయత్నించినట్లే రాజధానికి సంబంధించిన నిర్ణయాల్లోనూ వారి సహకారాన్ని పొందడానికి ప్రయత్నించాలి. అసలు విడివిడిగా ఏ పక్షానికా పక్షం సమావేశమై ఒక అభిప్రాయానికివచ్చి ఇతర పక్షాలను ఆ అభిప్రాయంతో ఏకీభవింప చేయడానికి ప్రయత్నించడం ఈ ప్రధాన సమస్యాపరిష్కారానికి సరియైన మార్గం కాదు. అందరూ సమావేశమై సర్వజన సమ్మతమైయుండగల నిర్ణయాన్ని సాధించడమే సరియైనమార్గం.

హైకోర్టు విషయంలోనూ మద్రాసులో తాత్కాలిక రాజధానికి అవకాశం లేనప్పుడు ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టును ఏర్పాటుచేయాలని కోరాలి. ఆరు మాసాల్లో ప్రత్యేకరాష్ట్రనిర్మాణం సాధ్యమైనప్పుడు, ఆ రాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టు స్థాపన అసాధ్యమైన వ్యవహారమని మేము అంగీకరింపలేము.

అసెంబ్లీ ఆంధ్రకాంగ్రెసు పార్టీనాయకుని ఎన్నికతో రాష్ట్రనిర్మాణ కార్యక్రమం ప్రారంభమైంది. రాష్ట్ర రాజధాని మొదలు అనేక ప్రధాన సమస్యలను మనం పరిష్కరించుకోవలసి వున్నది. పార్టీనాయకుని ఎన్నుకున్న విధంగానే కాంగ్రెసుపార్టీసభ్యులు ఇతర సమస్యలను కూడా పరిష్కరించగలరని ఆశిస్తున్నాం. నాయకుని ఎన్నికలో ప్రదర్శించిన విజ్ఞతను, దూరదృష్టిని, ఐకమత్యాన్నీ ఇతర సమస్యల పరిష్కారంలో ప్రదర్శించ కలిగితే ఎంతటిక్లిష్టసమస్యఅయినా సులభంగా, సర్వజన సమ్మతిని పొందగల విధంగా పరిష్కారం కాగలదు.

## చెస్టర్ బౌల్స్‌పై ఆరోపణ

వాషింగ్టన్ మార్చి 19: [illegible] అమెరికా [illegible], [illegible] అమెరికా సెనెట్ విచారణ సంఘంముందు ఇండియాలో రాయబారిగా వుండిన చెస్టర్ బౌల్సుమీద నేడు కొన్ని ఆరోపణలు చేసారు.

అందులో ముఖ్యమయినది [illegible] ప్రచారం చేసే [illegible] కార్యక్రమంలో కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచార తీవ్రతను తగ్గించవలసిందిగా [illegible] ఒకటి.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

## విశాఖపట్నంలో బాష్పవాయుప్రయోగం

### గత డిసెంబరు సంఘటనపై ముఖ్యమంత్రి రాజాజీ వివరణ

మదరాసు, మార్చి 20: మదరాసు అసెంబ్లీ నేడు స్పీకరు శ్రీ జె. శివషణ్ముగం పిళ్లెగారి అధ్యక్షతన సమావేశమైనపుడు, ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ యం. వీరభద్రంగారు విశాఖపట్నంలో కలెక్టరు ఆఫీసువద్ద జనసమూహంమీద జరిగిన బాష్పవాయు ప్రయోగానికి అవసరమేమిటని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఈ ప్రశ్నకు సమాధానంగా ఇలా చెప్పారు. డిసెంబరు 17 వ తేదీన విశాఖ జిల్లా కలెక్టరు ఆఫీసువద్ద ప్రదర్శకులమీద బాష్పవాయు ప్రయోగం జరిగిన సంగతి నిజమే. ఆ సమయంలో దాదాపు 6000 విద్యార్థులు తదితరులు కలెక్టరు ఆఫీసును మూయవలెనని కలెక్టరును కోరి, ఆవిధంగా నిర్బంధం చేయదలిచారు. ఇద్దరు యం. యల్. ఏ.లు కూడా కలెక్టరును కలుసుకొని ఆఫీసు మూయవలసిందిగా కోరినారు. కలెక్టరు ఆవిధంగా ఆఫీసు మూయడం సమంజసము కాదని తెలిపినప్పటికీ, ప్రజలు వినకుండా రభస చేయసాగారు. ప్రజలలో కొందరు పోలీసు అసిస్టెంటు సూపరింటెంటు మీదను యింకా కొందరు అధికారుల మీదను రాళ్లు రువ్వడం జరిగింది. అపుడు పరిస్థితి అదుపులో వుండకపోవచ్చునని తలచి వ్యవహారము విషమించకుండా సుంతులాగున చేయటానికి ప్రజలను యీవిధంగా పోలీసులు బాష్ప వాయువును ప్రయోగించి చెదరగొట్టవలసి వచ్చింది. ప్రభుత్వాధికారులు యీ సందర్భంలో తీసుకొన్న చర్య సక్రమమైనదేనని ప్రభుత్వానికి సంతృప్తి కలిగినది.

శ్రీ వీరభద్రం:- జన సమూహం శాంతి యుతంగా నుండినదని వారి ప్రతినిధులు కలెక్టరుతో మాట్లాడి బయటకు రాకపూర్వమే పోలీసులు అనవసరంగా బాష్ప వాయువును ప్రయోగించినారని పురప్రముఖులు ప్రజలు ప్రభుత్వానికి అందజేసిన విజ్ఞప్తులు అందినాయా యని వాటిమీద ప్రభుత్వం ఏలాంటి చర్య తీసుకొన్నదని ఈ విషయమై ప్రభుత్వం విచారణ జరుపగలదా యని ప్రశ్నించారు.

స:- ప్రభుత్వాధికారులు యీ సంఘటన విషయమై అందజేసిన వివరాలను బట్టి ఆ జనసమూహం శాంతియుతంగా నుండలేదని అధికారులు ముందు జాగ్రత్త వహించి అట్టి చర్య తీసుకోకయున్నట్టయితే పరిస్థితి మరింత విషమించి యుండేదని ప్రభుత్వానికి విశ్వాసం కలిగినది. అధికారులు సంగతి సందర్భాలు విచారణ చేసి నిజముగా నే తెలిపియున్నారు. కనుక మళ్లీ విచారణ చేయవలసిన అవసరం లేదు.

శ్రీ నాగిరెడ్డిగారు:- పురజనులలో పెద్దలు, ఆరోజున జనులు శాంతియుతంగానే ఉండిరని, అధికారులు అనవసరంగా బాష్పవాయువును ప్రయోగించారని తెలిపియున్నందున నిష్పాక్షికమైన విచారణను జరపటానికి ప్రభుత్వం సిద్ధపడుతుందా?

స:- ఆరోజు ఉండిన పరిస్థితిని అధికారులు బాగా విచారణచేసే ఆ సమాచారమును ప్రభుత్వానికి నివేదించినారని యిపుడు తిరిగి ప్రత్యేక విచారణ జరుప నవసరం లేదని ముఖ్యమంత్రి అన్నారు.

### చర్చకు అరగంట వ్యవధి యివ్వాలని అభ్యర్థన

విశాఖజిల్లాలో జరిగిన యీ సంఘటనము చాలా ముఖ్యమైనదనీ దానిని గూర్చి చర్చించుటకు అరగంట వ్యవధి నివ్వాలని శ్రీ వీరభద్రంగారు కోరారు. ఈ కోర్కెను మరికొందరు సభ్యులు కూడా బలపరచారు.

బడ్జెటులో పోలీసు డిమాండు చర్చకు వచ్చేటప్పుడు సభ్యులు యీసంఘటనముగూర్చి అభిప్రాయం వెల్లడించ వచ్చునని స్పీకరుగారు తెలియజేశారు.

### ఆంధ్ర రాష్ట్రం ఆయ వ్యయలెక్కలు

న్యా॥ వాంఛూగారికి మదరాసు ప్రభుత్వం ఆంధ్రరాష్ట్ర జిల్లాలవిగాని శేషించిన రాష్ట్రంయొక్క జిల్లాలవిగాని ఆయ వ్యయలెక్కలను తెలియజేస్తూ ఎట్టినివేదికనుగాని అందజేయలేదు. వాంఛూగారు 51-52 లెక్కలను తెలిజేయమని కోరితే జిల్లాలవారీగా ఆ లెక్కలను ఆయనకు తెలియజేయబడింది. అందువల్ల ప్రచురించటానికి ఎట్టినివేదిక లేదు అని ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు శ్రీ ఖండవల్లి కృష్ణారావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీ నాగిరెడ్డి:- బళ్లారిజిల్లా విషయంలో వాంఛూకు జిల్లా మొత్తంమీద లెక్కచూపారా లేక తాలూకాలవారీగా యిచ్చారా చెప్పగలరా?

స:- అన్ని జిల్లాలకు మొత్తంమీద లెక్క వేయున్నది. వాటిని పరిశీలించి తాలూకాలవారిగా కావలిస్తే లెక్కలు తయారు చేసుకోవచ్చును. అకౌంటు జనరలు వాంఛూకు అవసరమైన లెక్కలను యిచ్చారు.

శ్రీ వావిలాల:- విభజనసంఘ నివేదికలో ఆంధ్రరాష్ట్రానికి యీ బళ్లారిజిల్లా విషయంలో 26 1/3 % శేషించిన రాష్ట్రానికి 63 2/3 % వాంఛూకు తెలిపిన నివేదికలో 36% 64% ప్రస్తుత బడ్జెటులో శిస్తు 66% లెక్కలు తెలిపియున్నారు. ఒకేజిల్లాకు సంబంధించిన యీ మూడు లెక్కలు ఎందుకు తేడా ఉన్నది?

స:-తాలూకాలకు సంబంధించిన లెక్కలు వేర్వేరు వ్యక్తులు వేర్వేరు విధంగా అంచనా వేయడంవల్ల యీ కొద్దిపాటి వ్యత్యాసం ఉండవచ్చును.

### జిల్లాబోర్డుల పునర్నిర్మాణము

జిల్లాబోర్డుల పునర్నిర్మాణము గూర్చి సిఫార్సు చేయటానికి నియమితమైన సలహాసంఘ నివేదిక ప్రభుత్వానికి 1953 జనవరి 31 వ తేదీ అందినదని ఆ నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని స్థానిక పరిపాలనా మంత్రి శ్రీ యన్. శంకరరెడ్డిగారు శ్రీ యం. నారాయణకురుప్ ప్రశ్నకు బదులుగా చెప్పారు.

ఆ సిఫార్సుల ధోరణి యేమిటని శ్రీ యం. హనుమంతరావుగారు ప్రశ్నించగా ఆ విషయాలు రహస్యమైనవని క్యాబినెటు వారు వాటిని ఆలోచించి నిర్ణయానికివచ్చిన పిమ్మట అవి సభవారి ఎదుట పెట్టబడును అని మంత్రిగారు చెప్పారు.

తాలూకాబోర్డులను పునరుద్ధరించే సూచన అందులో కలదాయని శ్రీ బాలకృష్ణన్ గారు అడుగగా ఆ విషయం రహస్య విషయమని మంత్రిగారు మళ్లీ చెప్పారు.

## ఉపకార వేతనాలతో గాయకుల, నర్తకుల, చిత్రకారుల పోషణ

### కౌన్సిల్ చర్చలో వెంకటాచలంగారి సూచన

మదరాసు, మార్చి 19: మదరాసు కౌన్సిలులో నేడు బడ్జెటు చర్చయందు శ్రీ జి. వెంకటాచలంగారు మాట్లాడుతూ రాష్ట్రంలో 6 సాంస్కృతిక కేంద్రాలను స్థాపింపుమని కోరుతూ ప్రభుత్వానికి అందజేసిన స్కీమును అమలుపరచ వలసిందిగా కోరారు.

జాతీయ వైజ్ఞానిక జీవితంలో మ్యూజియములు కళా ప్రదర్శనాలు యేవిధంగా ఉపయుక్తములుచున్నవో అదే ప్రకారం సాంస్కృతిక కేంద్రాలు కూడా అవసరమని అన్నారు. అట్టి కేంద్రాలను స్థాపించుటకు రూ 50000 ప్రభుత్వం గ్రాంటు చేయవలెనని వారు కోరారు. స్వయం పోషక శక్తిలేని నర్తకులు, గాయకులు, చిత్రకారులకు ఉపకార వేతనములిచ్చి పోషించవలసిన అవసరమున్నదనికూడా వారు విన్నవించారు.

శ్రీ కె. బాలసుబ్రహ్మణ్య అయ్యరుగారు ఉపాధ్యాయుల స్థితిని అభివృద్ధి పరచాలని రాష్ట్రంలో దేశీయ వైద్య శాలల సంఖ్య ఎక్కువ చేయాలని కోరారు.

శ్రీ యస్. నరసప్పయ్యగారు రాష్ట్రంలో క్షామబాధ నివారణ చేయటానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. బళ్లారి జిల్లాలో మూడు తాలూకాలు పోను మిగత 7 తాలూకాలు విశేషంగా కర్నాటక ప్రాంతంగా నుండుటచేత ఆ జిల్లాను శేషించిన రాష్ట్రంలో ఆర్థిక మంత్రి చెర్చి యుండుటలో తప్పేమి లేదన్నారు.

అబ్దుల్ సలాంగారు ప్రభుత్వం మద్య నిషేధమును చక్కగా అమలు పరుస్తున్నందుకు అభినందించారు.

శ్రీ యస్. ఓ. యస్. పి. ఒడియప్పగారు దక్షిణాన క్షామంగల మూడు జిల్లాలకు కనీసం ఒకకోటి రూపాయలు ప్రభుత్వం ప్రత్యేకించాలని విన్నవించారు. స్థానిక సంస్థలకు విద్యాగ్రాంటు ఎక్కువ యివ్వాలని, ప్రభుత్వ పాఠశాలలు, స్థానిక సంస్థల పాఠశాల ఉపాధ్యాయుల జీతాలలో వ్యత్యాసము పోగొట్టాలని కోరారు. ఉపాధ్యాయులు ఉద్యోగంనుండి విరమించే వయస్సు 60 వరకు పెంచాలని విన్నవించారు.

శ్రీ పి. యస్. కూర్మాండం పిళ్ళెగారు ప్రభుత్వోద్యోగుల జీతాల గరిష్ఠ ప్రమాణము యిపుడు రూ 500 నిర్ణయించడం సాధ్యం కాకపోయినను రూ 1000 వైనా నిర్ణయించ వచ్చునని సూచించారు.

డా॥ సి. నాదముని నాయుడు గారు కుటుంబ నియమనము జన్మ నిగ్రహముల గూర్చి సలహాలిచ్చుటకు వైద్య కేంద్రాలు స్థాపించుట అవసరమన్నారు.

అంతటితో సభ మరునాటి కోజుకు వాయిదా వేయబడింది.

## ఉపాధ్యాయుల వేతనాలు పరిశీలనలో వున్నదని విద్యామంత్రి ప్రకటన

### అసెంబ్లీలో బడ్జెట్ చర్చ

మద్రాసు, మార్చి 20: మదరాసు అసెంబ్లీలో నేడు బడ్జెటు చర్చ సాగింపబడింది. శ్రీ యం. కళ్యాణ సుందరంగారు మొదట చర్చను సాగిస్తూ ప్రభుత్వంవారు క్షామబాధితులు తుపాను బాధితులకు సహాయ్యపడే విషయంలో పార్టీ విభేదాలను పాటించరాదని విన్నవించారు.

శ్రీ శివప్రకాశంగారు వ్యవసాయదార్లు ముఖ్యంగా చాలా కష్టపడుతున్నారని వారి శ్రేయోభివృద్ధి జరగాలంటె భూసంస్కరణసమస్య నిరుద్యోగ సమస్య తీర్చటానికి ప్రభుత్వం ప్రధానంగా తలపెట్టాలని అన్నారు.

శ్రీ ఆరిగాపెరగారు ప్రభుత్వం కొత్త పన్నులను వేయనందుకు సంతసం తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ కచ్చేరీలందు పనిలేని అనవసర సిబ్బంది వల్ల ప్రభుత్వం 6 కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని ప్రభుత్వం వ్యయాకర్షణం చేయాలని విన్నవించారు. రాజకీయ బాధితులకు భూములు దానం చేయడం మహాపరాధంగా [illegible] చాలన్నారు. మద్యనిషేధం రద్దుచేసి ఆదాయము ప్రభుత్వం ప్రజాభ్యుదయ పనులకు ఉపయోగించవచ్చునని చెప్పారు.

శ్రీ జయరామరెడ్డిగారు ముఖ్యమంత్రి యం.యల్.ఏ.లకు ఇంటర్వ్యూలు యివ్వడం చాలా అవసరమని విన్నవించారు.

శ్రీ యం. నారాయణస్వామిగారు. క్షామంవల్ల కృష్ణాజిల్లా మొదలైన జిల్లాలకేగాక రాయలసీమ ప్రాంతాలకు కూడా తమిళజిల్లాలనుండి దుర్భిక్షులు పనికోసం వలసపోయి యున్నవారిసంఖ్య చాలా అయియున్నది. ఈ విషయం ప్రభుత్వం గమనించి క్షామ నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి. తంజావూరు కౌలుదార్ల రక్షణ చట్టం చేసినట్లే రాష్ట్రం మొత్తానికి అనుసరించే యీలాంటి శాసనం వెంటనే గావించడం చాలా అవసరమై యున్నది. ఈలాంటిశాసనం ఎప్పుడైనా రాగలదనే భయంతో పెద్ద పెద్ద భూస్వాములు చాలాచోట్లలో తమ రైతులను తొలగించివేసి ట్రాక్టర్ల మూలమున స్వంతవ్యవసాయం చేసుకోడం మొదలుపెట్టి యున్నారు. రైతులహక్కుల రక్షించే శాసనం త్వరలో అమలుచేయాలి. మెట్టప్రాంతాలలో మైనరు ఇర్రిగేషను స్కీములు, చెరువుల మరమ్మతు కార్యాలు అమలు జరపాలి. బంజరు భూములను వ్యవసాయకూలీలకిచ్చి అధికాహారోత్పత్తికి దోహదము నొసగాలని అన్నారు.

శ్రీ పుండరీకాక్షాచార్యులుగారు: శ్రీకాకుళం, విశాఖజిల్లాలను ప్రభుత్వం నిర్లక్ష్యంచేసినదని అన్నారు. శ్రీకాకుళంలో ఆహారపరిస్థితి చాలా దుర్భరంగా ఉన్నది. ఆహారోత్పత్తి చేయుటానికి యీ జిల్లాలో ప్రభుత్వంవారు యిర్రిగేషను ప్రాజెక్టులను అమలుపరచి ప్రజలకు క్షామబాధ తీర్చాలని అన్నారు. ఈరెండు జిల్లాలు రాయలసీమవలె వెనుకబడియున్నాయి. ఈజిల్లాల అభివృద్ధికి ఒకబోర్డును ప్రభుత్వంవారు నియమించాలని కోరారు. భీమునిపట్నం బారువ, కళింగపట్నంవంటి చిన్న రేవులను వృద్ధిపరచటానికి ప్రభుత్వం తలపెట్టాలని చెప్పారు. ఎస్టేట్ల స్వాధీనం చేసుకొనే పని తొందరగా సాగకున్నదని ఎక్కువ సిబ్బందినైనా వేసి యీపని తొందరగా ముగించివేయాలని వారు కోరారు.

### విద్యామంత్రి సమాధానం

విద్యామంత్రి డా॥ యం. వి. కృష్ణారావుగారు సభ్యులు తమశాఖవిషయమై తెలిపిన అభిప్రాయాలను గూర్చి యీ విధంగా సమాధానం చెప్పారు. విద్యావ్యాప్తికిగాను జరుగుతున్న ఖర్చు యీ సంవత్సరం అంతగా ఎక్కువచేయక పోయినను కొంతవరకు భవననిర్మాణాలకు తదితరపనులకు కావలసిన గ్రాంటులు ఎప్పటివలె ఇవ్వబడియున్నది. ఉపాధ్యాయులకు మే నెలల్లో ఇవ్వవలసిన ప్రావిడెంటుఫండు, ఉపాధ్యాయుల జీతాలవృద్ధి మొదలైన విషయాలు గూర్చి పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టరు తెలిపిన సిఫార్సులను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయుల జీతాలు రు 25 నుండి 27 వరకు పెంచడం జరిగినది. వారికి అలవెన్సుతో సహా యిపుడు రూ 46 లభిస్తోంది. ఉపాధ్యాయుల అవసరానికి యిదిపూర్తిగా సంతృప్తిపరుచునని నేను చెప్పను.

ఉపాధ్యాయులస్థితిని సాధ్యమయినంత వరకు అభివృద్ధిపరుచుటకు ప్రభుత్వం శ్రద్ధతీసుకోగలదు. ఎలిమెంటరీ స్కూళ్ళలో బడి పని చేసే వేళను మూడుగంటలకు తగ్గించటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. పిల్లలను వారి చేతిపనులలో నిపుణులు అగునట్లు చేయాలని ఉద్దేశిస్తున్నది. ఎలిమెంటరీ స్కూళ్ళలో బేసిక్ విద్యావిధానానికి ప్రాధాన్యం ఇవ్వదలంచి యున్నాము. అనకాపల్లిలో పాలిటెక్నికు స్కూలు స్థాపించేనిమిత్తం ప్రజలు ఒకలక్ష రూపాయలు యిస్తామన్నారు. అయితే ఆస్కూలు స్థాపించడం సాధ్యంకాదనే భావం కలగడం చేత ప్రభుత్వం ఆ ఉద్దేశ్యం మానుకొన్నది.

### భాషాప్రయుక్త రాష్ట్రాలు

భాషాప్రయుక్త రాష్ట్రాలు మంచి పరిపాలనా సౌలభ్యానికి సహకరించునని, వాటివల్ల దేశైక్యతకు యేలాంటి భంగంకూడా వాటిల్లజాలదని నా అభిప్రాయమైయున్నది. ఆంధ్రరాష్ట్రము త్వరలో ఏర్పడనున్నది. ఈవిభాగమును గూర్చి ప్రతిఆంధ్రుడు ఆనందం తెలుపుతున్నాడు. [illegible] సమస్యను [illegible] పరిష్కరించటానికి ప్రయత్నించాలని నేను కోరుతున్నాను. భాషాప్రయుక్తరాష్ట్రములు ప్రాంతీయ విద్యావ్యాప్తికి పరిపాలనా సౌలభ్యానికి సహాయ్యకారిగానుండును. ప్రాంతీయ భాషలు ఆయా రాష్ట్రాలలో నుండిన కొన్ని స్కూళ్లలో హిందీ తప్పక జాతీయ భాష కాగలదు" అప్పుడు ఆంగ్ల భాష ప్రాధాన్యం తప్పక పోగలదు. ఆంధ్రరాష్ట్రం విడిపోవటానికి జరుగవలసిన చర్యలలో ఆంధ్రులు ఐక్యతతో [illegible] సహృదయపూర్వకమైన విధమున విభజన వ్యవహారాలన్ని జరపుకొనిక [illegible] ఏర్పడ [illegible] మద్రాసు నగరం [illegible] రాజధాని సమస్య [illegible] విడిపోయే తమ ఆంధ్ర [illegible] [illegible] రాష్ట్రాలు విడిపోయిన [illegible] [illegible] కొనసాగించబడగలవని ఆశిస్తున్నాను.

## 'పల్నాడుకుకూడా శిస్తు రెమిషన్ ఇవ్వాలి'

### గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

మదరాసు, మార్చి 20: "వినుకొండ తాలూకా గ్రామాలకు ఇచ్చినట్లే శిస్తు రెమిషనులను క్షామంలో బాధపడుతున్న గుంటూరుజిల్లా మెట్టప్రాంతమైన పల్నాడు తాలూకాకు కూడా రెమిషనులు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ శాసన సభా సభ్యులు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు ఇవ్వాళ ఒక ప్రకటన చేశారు.

"నేను క్రితం రివిన్యూ మంత్రివద్దకు రాయబారం వెళ్ళినప్పుడు గుంటూరుజిల్లా మెట్టప్రాంతమైన వినుకొండ, పల్నాడు తాలూకాలలో పరిస్థితులు దుర్భరముగ వున్నాయని తెలియజేసి శిస్తు రెమిషనులు ఇవ్వటమేగాక కరువు పనులను ప్రారంభించి వెంటనే సహాయానికి పూనుకోవలసిందని కోరాము. వినుకొండ తాలూకా గ్రామాలకు శిస్తు రెమిషనులు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుతున్నాను. అయితే దుర్భరమైన పరిస్థితులలోవున్న పల్నాడు తాలూకాకు ఈసౌకర్యం కలుగచేయకపోవుట విచారకరం. ఇప్పటికైనా ప్రభుత్వంవారు వినుకొండ తాలూకాకు ఇచ్చినట్లు పల్నాడు తాలూకాకు కూడ శిస్తు రెమిషనులు ఇవ్వటమేగాక అంచనాలు తయారైవున్న [illegible] స్కీములను కరువునివారణ కార్యక్రమం క్రింద అమలు జరుపవలెను" అని కూడ వెంకట్రామయ్య గారు ప్రకటనలో కోరారు.

## నూనెతగాదా

### కొత్త ప్రతిపాదనలకు కూడా మసాదిక్ తిరస్కృతి

టెహరాన్, మార్చి 20: నూనెతగాదాను పరిష్కరించే నిమిత్తం ఈ మధ్య కొత్తగా తిరిగి అమెరికా బ్రిటనులు కలిసి అందజేసిన ప్రతిపాదనలు తమకు ఏ మాత్రం అంగీకారయోగ్యంగా లేవని పర్షియా ప్రధాని డా॥ మొసాదిక్ నేడు స్పష్టంగా ప్రకటించారు.

ఈప్రకటనను ఆయన టెహరాన్ రేడియోద్వారా చేశారు. ఇంగ్లండుతోను నూనె సమస్య విషయమై అమెరికా రాయబారి లాయ్ హెండర్సన్‌తో జరుపుతున్న సమాలోచనలవైనాన్నంతా సవివరంగా ఆయన వెల్లడి చేశారు.

ఇప్పుడు ఆంగ్లో అమెరికన్ నూతన సమిష్టి ప్రతిపాదనలు గూర్చి మాట్లాడుతూ పూర్వపు చర్చిల్ ట్రూమన్ ప్రతిపాదనలకు, వీటికి అంతగా భేదం ఏమీ లేదన్నారు.

పూర్వం వారు ఇంకా మిగిలివున్న కాంట్రాక్టు కాలానికి ఆంగ్లో ఇరానియన్ కంపెనీకి పరిహారం ఇప్పించవలసిందిగా కోరారు. ఇప్పుడు వీరు అది కోరడంలేదు. నూనె పరిశ్రమను జాతీయం చేయడంవల్ల ఆ కంపెనీకి వచ్చిన నష్టానికి పరిహారం ఇవ్వవలెనని కోరుతున్నారు.

ఇందుచేతనుక మనం ఒప్పుకుంటే మన దేశంలో వుండే నూనెనంతా అమ్మి, ఇంత కాలంనుంచి మనల్ని నిలువునా దోచుకుంటున్న ఆంగ్లో ఇరానియన్ కంపెనీకి పరిహారాన్ని చెల్లించడానికి సరిపోదు.

## యూరోపియన్ సైనిక ఒడంబడిక

బాన్, మార్చి 19. పశ్చిమ జర్మనీ బుండెస్టాగ్ (దిగువసభ) యీ రాత్రి యూరోపియన్ సైనిక ఒడంబడికను, బాన్ ఒప్పందాలను ఆమోదించింది.

యూరోపియన్ సైనిక ఒడంబడికపై గత మేలో ఆరు దేశాలు సంతకాలు చేశాయి. ఫ్రాన్సు, పశ్చిమజర్మనీ, ఇటలీ, బెల్జియం, హాలెండ్, లగ్జెంబర్గ్‌లు సంతకాలు చేశాయి.

బాన్ కన్వెన్షనుపై కూడా గత మేలోనే అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులున్నూ, పశ్చిమ జర్మనీయున్నూ సంతకాలు చేశాయి. యీ కన్వెన్షను పశ్చిమజర్మనీ ఆక్రమణకు ఉద్వాసన చెప్పాయి.

# హైద్రాబాదుపురపాలక సంస్థలకు నామినేషన్లపద్ధతి: పరిస్థితుల వీలునుబట్టి రద్దవుతుందని హామీ

హైద్రాబాదు, మార్చి 19: "పురపాలక సంఘాలలో ప్రజాస్వామిక సంప్రదాయాలు నెలకొనే విషయాన్ని ప్రభుత్వం విస్మరించలేదు. పరిస్థితు లనుకూలించినప్పుడు, సంస్థానంలోని పురపాలక సంఘాలకు సభ్యులను నామినేట్ చేసే విధానం రద్దు చేయబడగలదు," అని హైద్రాబాద్ స్థానిక పరిపాలనా మంత్రి జి. అన్నారావుగారు తన శాఖ డిమాండ్లపై వచ్చిన కోతతీర్మానాలకు సమాధానం చెపుతూ యీ వేళ శాసనసభలో అన్నారు.

స్థానిక పరిపాలన శాఖకు ఈయేడు 1,20,58,954 రూపాయలను శాసనసభ యీ వేళ ఆమోదించింది. ఈ శాఖ డిమాండ్లమీద మొత్తం 11 కోత తీర్మానాలు ప్రతిపాదించ బడినవి వాటిలో ఏడు తీర్మానాలు ఉపసంహరించుకో బడినవి. నాలుగు తీర్మానాల మీద ఓటింగు జరిగిన ఫలితంగా అవి వీగిపోయినవి.

కోత తీర్మానాలమీద జరిగిన చర్చకు సమాధానంగా మంత్రి అన్నారావుగారిలా అన్నారు:

"కొంతమంది నిపుణులను పురపాలక సంఘసభ్యులుగా నామినేట్ చేయడంవల్ల సత్పరిణామాలు వస్తున్న దశలో పురపాలక సంఘాలకు మేలు జరుగుతుంది. ఇదేవిధంగా సభ్యులను నామినేట్ చేసే పద్ధతి శాశ్వతంగా వుండాలని ఎవరూ అనటంలేదు. సంస్థానంలో అనేక ప్రాంతాలలో పురపాలక సంఘాలు ఏర్పడి పనిచేయడం ఇదే మొదటిసారి. కనుక కొంతకాలంపాటు నిపుణుల సలహాలు పురపాలక సంఘాలకు అవసరం.

"కొన్ని పురపాలక సంఘాల యొక్క ఆర్థిక పరిస్థితులు సంతృప్తికరంగా లేని మాట నిజమే. వృత్తిపన్నును క్రమబద్ధం చేయడానికి నాకు అభ్యంతరంలేదు. అయితే పన్నులన్నీ ఒకే పద్ధతిలో వుండాలి. పన్నుల విధానం నిర్ణయంచే సందర్భంలో పురపాలక సంఘాధ్యక్షు లందరినీ ఆ విషయం గురించి సంప్రతించాలనినిశ్చయించాను. కాంగ్రెసుకు మెజారిటీ బలంలేని పురపాలక సంఘాలను ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నదనడం నిరాధారమైన ఆరోపణ. హైద్రాబాదు నగరంలోని నీటిసప్లయి ప్రణాళిక మొదలయినవాటి మీద కార్పొరేషనుకు ఇతోధికాధికారాలు సంక్రమింపచెయ్యడం మొదలైన కార్పొరేషను కోరికలను గురించి మంత్రివర్గం పరిశీలిస్తున్నది.

"సంస్థానంలో మొత్తం 10, 12 పంచాయతీలు ఇప్పటికి ఏర్పాటు చేయబడినవి. కాని ఆ పంచాయతీలు అంత సంతృప్తికరంగా పని చేస్తున్నవనడానికి వీలుకనిపించడంలేదు. ఆర్థిక పరిస్థితులు బాగాలేనందువల్ల ఆ పంచాయతీలకు వారు అడిగినంత విరాళం ప్రభుత్వ మివ్వలేకున్నది. ఈ విషయంలో ప్రతిపక్ష సభ్యుల విమర్శలను ప్రభుత్వం ప్రశంసిస్తున్నది. డబ్బు బాగాలభించిన పక్షంలో హైదరాబాదు నగరాభివృద్ధి సంఘం తరఫున సుమారు 500 యిండ్లు నిర్మించాలని ప్రభుత్వం అనుకొంటున్నది. ఇంతవరకు పరిశుద్ధిచేయబడిన మంచినీళ్లు సరఫరాకాని ప్రాంతాలకు ఆ సౌకర్యం కలిపించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. సంస్థానంలోని కార్మికులకు ఒకొకటున్న 1,720 ఇండ్లు నిర్మించే నిమిత్తం ప్రభుత్వం ఈ ఏడు 43 లక్షల రూపాయలు కేటాయించింది. క్రిందటేడు హైద్రాబాదులో కార్మికుల నిమిత్తం రెండేసి గదులున్న 800 యిండ్లను ప్రభుత్వం కట్టించింది.

"సాధారణంగా ఈ గృహనిర్మాణం కంట్రాక్టర్లకు ఇవ్వబడుతుంది. సంస్థాన ప్రభుత్వం ప్రథమంగా అసద్ధతికి వ్యక్తిచెప్పి గృహనిర్మాణ కార్యక్రమాన్ని కార్మిక సహకార సంఘాలకిచ్చింది. పురపాలక సంఘాల పరిపాలనా వ్యవహారాలలో జిల్లాకలెక్టర్లు జోక్యం కలిపించుకొంటున్నారనే వాదనలో అర్థంలేదు. ప్రభుత్వం ఏమి చేసినా పురపాలక సంఘాల శ్రేయస్సును దృష్టిలోపెట్టుకొనే చేస్తుందని సభ్యులు విశ్వసించాలి."

### ప్రతిపక్ష సభ్యుల విమర్శ

కోతతీర్మానాలను గురించి ప్రసంగిస్తూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశపాండే యిలాఅన్నారు:

"ప్రస్తుత స్థానిక పరిపాలన శాఖామాత్యులు తమ పురాతనాభిప్రాయాలు మార్చుకొంటేనే గాని పురపాలక సంఘాల ప్రజాస్వామిక సంప్రదాయాలకు భద్రత వుండదని మా భయం. ప్రజాస్వామ్యం అనేది పునాదినుంచి నెలకొనాలి. పురపాలక సంఘాలను స్వచ్ఛగా పనిచేయనివ్వక పోతే ప్రజాస్వామ్యంయొక్క భవితవ్యమే ఆందోళనకరంగా పరిణమించవచ్చు. పురపాలకసంఘాలకు సభ్యులను నామినేట్ చేసేపద్ధతికి ప్రభుత్వం స్వస్తి చెప్పక పోయినట్లయితే మా పార్టీవారు స్థానిక పరిపాలనామంత్రిపట్ల విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించవలసి వస్తుంది.

"పురపాలకసంఘాలలో ప్రస్తుతం అమలులో వున్న వృత్తిపన్ను విధానానికి జరిగినట్లు పన్ను విధించే పద్ధతి సమూలంగా మారవలసిఉంది. పురపాలకసంఘాల పరిపాలనా వ్యవహారాలలో కలెక్టర్లు అనవసరంగా జోక్యం పెట్టుకుంటున్నట్లు కనిపిస్తున్నది. గ్రామపంచాయతీలకు గ్రాంట్లిచ్చే గడువు ఈ యేటితో పూర్తయినే వచ్చేయేడు ప్రభుత్వం వాటికి అధిక గ్రాంట్లు ఇవ్వాలి."

ఎం. రాజలింగమ్ (కాంగ్రెసు) గారు ప్రసంగిస్తూ యిలా అన్నారు:

"పురపాలక సంఘాలు ఏర్పడిన మొదటిరోజులలో కొంతమంది సభ్యులను నామినేట్ చేసేపద్ధతివల్ల ప్రజాస్వామ్యానికి పెద్ద ప్రమాద మేమీ రాదు. అటువంటి యేర్పాటు లేకపోతే ప్రతిపక్షనాయకునికి నమ్మకం గల ప్రజాస్వామ్యం అమలులోకి వస్తుంది.

"కార్మిక నియంతృత్వాన్ని బలపరిచే ప్రతిపక్షనాయకునికి పురపాలక సంఘ సభ్యులలో కొంతమంది సభ్యులను నామినేట్ చేసేపద్ధతిలో అభ్యంతరమేమిటో అర్థం కావడం లేదు."

శ్రీయుతులు మాధవరావ్ పాటీల్, అబుర్ రహిమాన్, రామిరెడ్డి, జి. గంగిరెడ్డి ప్రభృతులు కూడా ఈ సందర్భంలో ప్రసంగించారు. (స్వ. వి.)

## నైజాం నవాబు సొంత ఆస్తులకు పరిహారం

### సంస్థానప్రభుత్వ వైఖరి

హైద్రాబాద్, మార్చి 18: నైజాం నవాబు సొంత ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నందుకుగాను నవాబుకు పరిహారం ఇచ్చేవిషయం గురించి కేంద్రప్రభుత్వము, సంస్థాన ప్రభుత్వం పునఃపరిశీలన జరుపుతున్నదని విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఈ విషయంలో కేంద్రంయొక్క సలహాలు తీసుకుని ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు త్వరలో ప్రభుత్వ వైఖరిని శాసనసభలో స్పష్టీకరించగలరని కూడా తెలుస్తున్నది. (స్వ. వి.)

## సంస్థానంలో పరిశ్రమల అభివృద్ధి

### నిజాం నవాబుకు ఇంజనీర్ల సూచన

హైద్రాబాదు, మార్చి 17: హైదరాబాదు సంస్థానంలో పరిశ్రమల సర్వతోముఖాభివృద్ధికి పదిమంది ప్రముఖ ఇంజనీర్లు నైజాం నవాబుకొక ప్రణాళికను సూచించారు. ఈ ప్రణాళికకు సుమారు 15 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేయబడింది.

ఆ ప్రణాళికలోని ముఖ్య విషయాలివి:

15 కోట్ల రూపాయల పెట్టుబడితో నైజామ్ నవాబు పేరున సంస్థాన పారిశ్రామికాభ్యుదయ సంఘం నెలకొల్పాలి. సిరిపూర్ పేపరు మిల్లు, సెర్సిల్ కర్మాగారం, అల్విన్ మెటల్ వర్క్సు వంటి సంస్థల నిర్వహణాధికారులను ఈ పారిశ్రామికాభ్యుదయ సంఘం కొనాలి.

కాల్షియమ్ కార్బైడ్, ఎలక్ట్రిక్ బల్బులు మొదలయిన వాటిని తయారుచేసే కొత్త కర్మాగారాలు నెలకొల్పాలి.

నైజామ్ నవాబు ఈ ప్రణాళికను ఆమోదించినట్లయితే సంస్థానంలో 18 వేల మందికి ఉద్యోగాలు దొరుకుతవని, ఆ 18 వేల మంది సుమారు లక్ష మందికి జీవనాధారం చూపించిన వారవుతారనీ ఈ ప్రణాళికను తయారుచేసినవారు అందులో వివరించారు. దీనిని అమలు జరిపినందువల్ల సంస్థానంలో పరిశ్రమలు అభివృద్ధిచెంది నైజాం ప్రభుత్వానికి ఏటేట 2 కోట్ల రూపాయలు లాభించగలదని కూడా వారు పేర్కొన్నారు.

ఈ ప్రణాళికతోపాటు వారు నైజాంనవాబుకు పంపించిన విజ్ఞాపనలో ఇలా వున్నది:

"మీఆస్తి సక్రమ వినియోగంలోకి రావడం చాలా అవసరమని సాధారణ ప్రజలు, ప్రతిపక్ష సభ్యులు అంటున్నారు. నిరుద్యోగ సమస్యవల్ల ఏర్పడిన విషమ పరిస్థితుల పరిష్కారానికి మీరు త్వరలో తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు. ఈ ప్రణాళికను త్వరలో మీరు ఆమోదించి అమలు జరిపినట్లయితే మీ ప్రజలపట్ల మీకుగల శ్రద్ధాసక్తులు లోకవిదితం కాగలవు."

నైజామునకు సుమారు 25 కోట్ల రూపాయల విలువచేసే సొంత ఆస్తులున్నవని ఆయనతో పరిచయమున్న వారి అభిప్రాయం. ఇందులో సుమారు 20 కోట్ల రూపాయలు ప్రభుత్వ సెక్యూరిటీల రూపంలో నున్నవట. మిగతా సొమ్ము భవనాలు, స్థలాలు మొదలయినవాటి రూపంలో కలదని చెప్పబడింది. పి. టి. ఐ.

# అసెంబ్లీ ఉప ఎన్నికలలో పోటీచేయ కూడదని ఆంధ్రకాంగ్రెస్ నిర్ణయం

## ప్రజాస్వామిక శక్తుల సమైక్యతా సాధనదృష్ట్యా కార్యవర్గ తీర్మానం

మదరాసు, మార్చి 20: "విశాఖపట్నం, పశ్చిమ గోదావరిజిల్లాల్లో జరిగే రాష్ట్రఅసెంబ్లీ ఉపఎన్నికలలో ఏర్పడేఖాళీలు ఆ యా నియోజకవర్గములకు ఎన్నికోబడిన సభ్యులు ఆంధ్రరాష్ట్ర సమస్యపైన రాజీనామాలు ఇచ్చివున్నారు. గనుక అచిరకాలములో ఏర్పడనున్న ఆంధ్రరాష్ట్రములో సవ్యమైన రాజకీయ వాతావరణము కల్పించుటకున్నూ, ఆంధ్రరాష్ట్రములో ప్రజాస్వామిక శక్తుల మధ్య ఐకమత్యము సాధించుటకున్నూ ఈ ఉపఎన్నికలలో ప్రజా సోషలిస్టు అభ్యర్థులకు కాంగ్రెసుపక్షము పోటీ పెట్టుట మంచిదికాదని అఖిలభారత కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డువారికి ఈ సంఘమువారు సిఫార్సు చేయుచున్నారు" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఇవ్వాళ ఉదయం మైలాపూర్ "శ్రీ బాగ్"లో సమావేశమై తీర్మానించారు. శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

మొత్తం కార్యవర్గ సభ్యులు 20 మందికి 16 మంది హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానం మీద శ్రీ కళా వెంకటరావు, శ్రీ కల్లూరి చంద్రమౌళి, శ్రీ మరుపిళ్ళ చిట్టి, శ్రీ కల్లూరు సుబ్బారావు, విద్యామంత్రి శ్రీ నల్లపరపు వెంకటకృష్ణయ్యగార్లు హాజరయ్యారు.

ఆంధ్రరాష్ట్ర తాత్కాలిక రాజధానిని గురించికూడ కార్యవర్గము నేటి సమావేశములో చర్చించి ఈ విషయం శాసనసభ్యుల నిర్ణయమునకు వదిలినట్లు తెలుస్తున్నందున ఎట్టినిర్ణయం చేయకుండా చర్చించి వదిలివేశారు.

ఇంకా యీ క్రింది తీర్మానములు చేశారు:

"క్షామ ప్రాంతములలో రూ 100 లకు మించి శిస్తు చెల్లించే రైతులనుండి ఈ ఫసలీలో శిస్తువసూలు చేయవలెనని మదరాసు ప్రభుత్వంవారు నిర్ణయించినందున కష్టాలుకలుగుతున్నందున ఈ రకము రైతులనుండికూడ శిస్తువసూలును వచ్చేఫసలీవరకు వాయిదా వేయవలెనని ఈ కమిటీవారు కోరుచున్నారు."

"శ్రీ మరుపిళ్ళ చిట్టిగారి నాయకత్వమున కృష్ణఅనకట్టమరమ్మతుల విషయంలో ప్రతి ఆదివారము అయిదారు వందలమంది కాంగ్రెసు స్వచ్ఛంద సేవకులు ఉచితముగ పని చేయుచున్నారు. ఈ విషయం యెంతైనా అభినందనీయము. దీనిని ఆదర్శముగ తీసుకొని ఆంధ్రప్రజానీకము కాంగ్రెసు వారి వారి వారిజిల్లాలయందు పంచవర్ష ప్రణాళికను జయప్రదం చేయుటకు దేశపునర్నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగ కోరుతున్నారు."

కార్యవర్గమువారు నేటి సమావేశంలో రాజకీయబాధితులకు, హరిజనులకు బంజరు భూములను ఇచ్చే విధానము గురించి కూడ చర్చించినట్లు తెలుస్తున్నది.

సమావేశానంతరం శ్రీ సంజీవరెడ్డిగారు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం, రాజధాని మొదలైన విషయములపై అధికారప్రకటన ఏమీ రానందున పత్రికల వార్తల ఆధారంగా తామొక అభిప్రాయాన్ని వెల్లడించదలచ లేదన్నారు. వచ్చేవారం అధికార ప్రకటన జరగవచ్చునని తామాశిస్తున్నట్లు శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారు.

## అక్టోబరుకు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడుతుంది

(1 వ పేజీ తరువాయి)

ద్వేషమూలేదు. నేను నిరంతరము బందిఖానాలో కొందరిని ఉంచాలనే ఆనందంలేదు. అయితే హత్యానేరం అత్యంత అపరాధంగా పరిగణిస్తాను. అందులోను రాజకీయవిభేదాలను పురస్కరించుకొని జరిపినహత్యలు మరీ హీనమని నా అభిప్రాయం. విభేదం ఉన్నంతమాత్రాన హత్య చేయడమేనా? అది మానవత్వమా? హత్య జరిపి చాలాకాలం అయితే మన స్తత్వం మారే ఎత్తు ఉన్న పరిస్థితిని పునఃఆలోచించవచ్చు."

### ఆంధ్రరాష్ట్ర ప్రస్తావన

బడ్జెటునుగూర్చి కన్న ఆంధ్ర రాష్ట్రాన్నిగూర్చే కొందరు మిత్రులు మాట్లాడారు. తెనుగులో మాట్లాడిన వారల్లా 'రాజగోపాలాచారి' 'రాజగోపాలాచారి' అనే మాటలు నిరంతరము కీర్తించారు. అవన్నీ నాపై పొగడ్తలనిగాని, ప్రశంసలని కాని నేను భావిస్తే నాకన్నా అవివేకి ఉండడు. నేను తప్పు చేసినవాడిలాగ, సుప్పాచప్పుడు గాకుండా కూర్చోడం పాడిగాదు. నేనేమీ తప్పుచేయలేదు అని నాకు తెలుసు. నేను దోషినిగాను"

### జనాభా లెక్కలు

కొందరు సభ్యులు లేచి జనాభా లెక్కలే తప్పు అనడం మొదలు పెట్టారు. అవి తప్పులు ఎల్లా అవుతాయి? బుద్ధిపూర్వకంగా ఎవరైయినా తప్పుగా వ్రాస్తారా? మద్రాసును గూర్చి నేను జనాభా లెక్కలనుబట్టే చెప్పాను. ఆ లెక్కలు తప్పనడం విచిత్ర ఆరోపణ. అంతేగాదు అక్కౌంటెంటు జనరల్ ఇచ్చిన లెక్కలు తప్పట! ఆదాయం, వ్యయం గత వత్సరాలది ఇచ్చాము. ఇందులో ఏమి తబ్సీలు ఉంటుంది. తబ్సీలు చేయడంలో అంతర్యం ఏమిటి? ఇదంతా బుద్ధి చతురులు చెప్పేమాటలే?

ఒకరు ఓ రాష్ట్రం వాయిదా వేయడానికి?

ఆచార్లుగారు:- మీరు సక్రమ చెబుతున్నారా ఆ మాటలు? (అవును) అయితే అది మీ బుద్ధి చాతుర్యానికి నిదర్శనం (నవ్వు) విభజన మంచిది గాదని నేను అనుకున్న రోజులు వున్నాయి. నా అభిప్రాయం అందరికన్న విలక్షణమైంది గావచ్చు. నేను అందరి శ్రేయస్సును ఎంచి అల్లా భావించాను. అవి సర్దారు పటేలు బ్రతికి ఉన్న రోజులు. ఇప్పటి పరిస్థితి అదిగాదు. ఒప్పుకోక తప్పదని గతిలేక అంగీకరించాను. సంతోషంగామాత్రం గాదు. విచార పూర్వకంగానే. మా నాన్నకు, జబ్బుగాఉన్నదికి? ఏమి మందు వేసినా లాభంలేదు-అంటే కొనివ్వండి అన్నట్లు. రాష్ట్రం నిర్మాణం గాక తప్పదనే నిశ్చయానికి ఆ దృష్టిలో వచ్చాను. అయితే వెంటనే జరిగిపోవాలన్నాను. ఇది నాఒక్కడితోనే తేలిపోయే వ్యవహారంగాదు. అనేక యితర సమస్యలలో ఇది క్లిష్టమైనది. ఈ రాష్ట్రమునిస్తే ఇంకోరాష్ట్రం కావాలని మరి ఇంకొకరు అడగవచ్చు. అందువల్ల తొందరపడి వ్యవహరిస్తే లాభంలేదు. సర్దారు ఉన్నప్పుడు ఈపరిస్థితే చెప్పాను. ఇప్పుడుమటుకు నేను దీన్ని వాయిదా వేయడానికి అనుకున్నానని ఎవ్వరూ భావించరాదు. రేపు రాష్ట్రం విడిపోతే నాకన్న సంతోషించే వారు ఉండరు. నేను చెప్పేమాట నూటికి నూరుపాళ్లు సత్యం. శాసనసభలోకన్నా నాగదిలో అంతర్యం మాట్లాడిన కమ్యూనిస్టు సభ్యులు నామాటలు నమ్మాలి. రేపుగాని, లేకపోతే సాధ్యమైనంత శీఘ్రంగాగాని మనం విడిపోవాలని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను. వాయిదా వెయ్యాలని ఆఫీసును తప్పులెక్కలు వ్రాయమనేటంత అవివేకినా? చీఫ్ సెక్రటరీని, హోం సెక్రటరీని అల్లా నేను చెయ్యమనడంభావ్యమా? అది సాధ్యంకానిపని. అయినా రాష్ట్రం వాయిదా వేయడానికి నేను తప్పుడులెక్కలు ఇప్పించానని గౌరవసభ్యులు నమ్ముతున్నారా?

### మానెత్తిన పాలుపోసినట్లు

ఆంధ్రులు విడిపోవడం మానెత్తిన పాలుపోసినట్లు. మాకు ఎంతో మనశ్శాంతి, ఇబ్బంది తప్పింది. నిరంతర క్షామపీడితమైన క్షామప్రాంతాల నిర్వహణాభారంకూడా వదిలిపోతుంది. ఆమాట చెప్పడం మంచిదిగాదు గాని సత్యం అప్రియమైనా చెప్పకతప్పదు. రాష్ట్రం వాయిదా వేయించినందువల్ల నావల్ల వచ్చిపడేదేమీలేదు. కొన్ని ప్రాంతాలు క్షామపీడితమైతే మీ పీడ మాకు వద్దుపొండి అని చెప్పడం మంచిదిగాదుగాని జరగవలసింది జరుగుతుంది.

ఇవాళ రాష్ట్రం వాయిదా వేయమనడం కన్న బుద్ధితక్కువ పనిలేదు. జులై వరకు బిల్లు రావడానికి వీలులేదు గనుక అక్టోబరు అన్నాను. ఇతర రాష్ట్రాల్లో ఆరేసి నెలలకోసారి లెక్కలు చూసుకుంటారు. ఇక్కడ మూడేసి నెలలకోసారి చూస్తాము. సెప్టెంబరుకు లెక్కలు పూర్తి అవుతాయి. గనుక అక్టోబరు నాటికి వస్తుందని నేను అన్నాను. అదృష్టవశాత్తు ఈలోపలే సాధ్యమైతే ఎంతశీఘ్రంగా ఈపని జరిగిపోతే మాకు అంతమంచిది. ఏదో విధంగా లెక్కలు తేల్చివేస్తాము. లెక్కల అడ్డు ఎప్పుడురాదు. లెక్కలు, తప్పులు, జనాభా లెక్కలు తప్పులు అనీ, ఈ రకమైన అభిప్రాయాలను నేను హేయంగా తృణీకరిస్తున్నాను. దురుద్దేశ్యాలు ఆపాదించే వాటిని ఖాతరుచేయ నవసరంలేదు.'

### ఆధునిక ప్రజాస్వామ్యాన్ని గూర్చి విచారం

పూర్వకాలంలో ప్రభుభక్తి ఉండేది. స్వామి భక్తి పరాయణత ఉండేది. ఒకమాట వాగ్దానంచేస్తే దాసానుదాసులై అడుగుదాటకుండా ప్రజలు మెలగుతూ వుండేవాళ్లు. ఈ 'ఎలెక్టరల్ డెమోక్రసీ' ఓట్లరాజ్యం వచ్చాక పదిమందీ ఎటు చేతులెత్తితే అందరిదీ అదేదారి. నాటి మంచిగుణాలన్నీ ఏటిపాలై పోయినాయి. మనస్సులో ఉన్నమాటచెప్పే వాళ్లు, ఒకమాట యిస్తే ప్రాణం పోయినా తప్పేవాళ్లుకాదు. అందరూ ఒకదారి పోతున్నారు. గనుక ఆదారి నే పోతానని చెప్పడం ఈ రోజుల్లో నాజూకైపోయింది. ఎన్ని ఇక్కట్టులు వచ్చినా తాము నమ్మినదానికోసం తామిచ్చిన మాటకోసం నిలబడే రోజులుపోయినవి. ఇతరులనుజూచి భయపడేరోజులు వచ్చాయి. ధైర్యం ఎదుర్కొని నా అభిప్రాయమిది. దీనికోసం నేనొక్కడినైనా నిలబడతాను అనే చెప్పే బదులు "గతానుగతికో లోకః" అన్నట్టుల ప్రవాహాన్ని పడి కొట్టుకుపోతున్నారు. ఐకమత్యంగ ఏకీభావం అనే పేరిట ఈ పని చేస్తున్నారు. అంతా మంచివాళ్లయితే కలసి పని చెయ్యడానికి అభ్యంతరం లేదు. తెలివితక్కువాళ్లే ఇల్లా అయిపోతున్నారు. నలుగురితోపాటు నారాయణా అంటున్నారు. అయితే ఈ రోజుల్లో అది అనివార్యమైపోయింది.

### ఆంధ్రలో ఐక్యత

ఆంధ్రులు ఏ పనికి చెందినవారైనా నేనంటే పరుషమైన భాష ప్రయోగించడానికి ఏకమవుతున్నారు. ఇప్పుడు సమిష్టి వేదిక కోరికొంత. ముఖ్య మంత్రిని ప్రతిఘటించడానికి అంతా కలుస్తున్నారు. కమ్యూనిస్టులు సైతం ఏకమవుతున్నారు. ఎలెక్ట్రిక్ పెరేడ్ మాదిరి దగ్గిరవున్న వారు దూరంగాను, దూరంగా ఉన్నవారు దగ్గిరగాను చేరి వారులు తీరి ఏకమై నిలుస్తున్నారు. ఇది ప్రశంసనీయమైన ఉద్యమమే. నాకు ఆక్షేపణ లేదుగాని తాను నిజము అని నమ్మిన అభిప్రాయాలకుగాని, స్వామి భక్తి పరాయణతకు గాని, తాము నమ్మిన సూత్రాలకు భక్తిప్రపత్తికి గాని ఈ ఐకమత్యం విరుద్ధం."

"మనస్సులో ఉన్నది విప్పి చెప్పితే నాకు కష్టంలేదు. బాధలేదు. అందరూ ఏకం కావాలిసిందే. రాజగోపాలాచారి పేరు చెప్పి ఏకంగావడం మంచిదేగాని నాకు దురుద్దేశ్యాలు ఆపాదిస్తున్నందుకు విచారిస్తున్నాను. అది మానవ సైజం. నేను చెప్పేది నిజమని తెలిసికూడా ఒప్పుకోరు. అయితే నేనందుకు వ్యాకులపడను.

### మద్రాసు రాజధాని

మద్రాసు పూర్తిగా తమిళ ప్రాంతం గనుక ఆంధ్రరాజధాని తాత్కాలికంగా గూడా నేను ఇక్కడ ఉండటానికి అంగీకరించలేదు. నేను మొదటి నుంచీ పరిస్థితి ఉన్నది ఉన్నట్టుగా నే పదేపదే చెబుతూనే ఉన్నాను. ఇందులో ఆస్తిప్రశ్న లేదు. ఈ ప్రదేశం నా స్వంతమనీ గాదు. ఆంధ్రులు ఇక్కడ ఉండటం మంచిదిగాదనీ, వెళ్లిపోవడమే వారికి శ్రేయస్కరమనీ తర్వాత తెలియగలరు. ఇందులో దురుద్దేశ్యాలు తావులేదనీ ఇందువల్ల ఐకమత్యం సామరస్యం రాగలదనీ చెబుతున్నాను. ఇందులో నాకు సందేహం ఏమీలేదు. ఇక్కడ వారి రాజధాని ఉండటం మంచిదిగాదనీ, తప్పనీ హెచ్చరిస్తున్నాను. అసలు ఇక్కడ ఉండాలనే మాట నేనే తప్పు. నేను ఆంధ్రులపక్షాన మాట్లాడుతున్నట్లు నటించను గాని వారి శ్రేయస్సును ఎంచి గూడా ఇక్కడ తాత్కాలిక రాజధాని ఉండటం గూడా మంచిదిగాదు. ముందు సద్భావమూ, సామరస్యమూ రావడానికి వియోగం తోడ్పడగలదు.

### హోసూరు రాజగోపాలాచారిగారు

ఆంధ్రరాష్ట్రంవస్తే రాజగోపాలాచారిగారు హోసూరువారుగనుక ఆంధ్రరాష్ట్రంలోకే వస్తారని ఒకరు బయట ఒకచోట మాట్లాడారు. మా వూరులో తెలుగు కన్నడం మాట్లాడే వారు ఉన్నారు. తెనుగు మాట్లాడే వారు ఎక్కువ. తమిళులు చాలా తక్కువ. ఆ లెక్కనువస్తే నన్ను ఆంధ్రరాష్ట్రంలోకి తీసుకోవాలి. (నవ్వు) అందుకు నామటుకునాకు ఆక్షేపణలేదు. ఆ గ్రామం మీరు తీసుకోదలిస్తే నన్ను గూడా విడవటానికి వీలులేదు. (నవ్వు)

### తిరుపతి తెనుగు ప్రాంతమే

ఈ వేళా కోశానికి ఏమిగానివ్వండి, కొందరు తిరుపతి దేవాలయంలో తమిళ సంప్రదాయం ఉన్నదనీ, ఆ వూరు తమిళసాంప్రదాయ ప్రాబల్యం గలదనీ అన్నందుకు గౌరవసభ్యులు చాలామంది ఆయన్ని దూయబట్టుతున్నారు. వెంకటస్వామి నాయుడుగారు 26 లో జస్టిస్ పార్టీలో ఉన్నారు. అప్పుడు కాంగ్రెసులోకివచ్చి చాలా ప్రధానమైన నిర్ణయాలకు ఆయన కారకుడయ్యారు. మున్సిపల్ పరిపాలనలో ఆరితేరినవారు. మద్రాసుకు ఆయన నమ్మినబంటుగా ఉన్నాడు. అతను తెలుగువాడు. తెనుగేమాట్లాడుతాడు. తెనుగుమాట్లాడిన వాడల్లా రాజకీయభావంలో 'ఆంధ్రుడు' అనే తెనుగుల పిచ్చి భ్రమ. ఆ లెక్కకు ఓమందూరు పెద్ద రామస్వామిరెడ్డి, పూసపాటి కుమారస్వామిరాజా, వెంకటస్వామి నాయుడు, రామస్వామి నాయుడు అంతా తెలుగువారే. వారందర్నీ ఆంధ్రరాష్ట్రానికి దత్తం చేయడానికి నాకు అభ్యంతరంలేదు. అయితే వాళ్లను మీరు జీర్ణంచేకోలేరు.

నాయుడుగారుమద్రాసువాసి. నేను చెప్పినట్టులే ఆయన మదరాసు తమిళనాడులో ఉండాలంటున్నాడు. తమిళనాడు సరిహద్దు తిరుపతివరకు ఉన్నదన్నా అచటి సంప్రదాయం తమిళంగా ఉంటే అంతకోపం ఎందుకు, దానికి రాజకీయాలకు సంబంధంలేదు. ఆలయంలో తమిళ ప్రబంధాలే చదువుతారు. అయితే బృందావనంలోగూడా తమిళ అర్చకులే వున్నారు. అంతమాత్రాన అది తమిళనాడులోకి ఎట్లా వస్తుంది? నేను ఈ మాటఅంటే నినాయకంగారికి నన్ను మింగివేద్దామనే కోపం రావచ్చు. వారి చరిత్ర-వారి పురాణాలూ ప్రస్తుత తిరుపతి రాజకీయ స్వరూపానికి దూరమైపోయాయి. మనం తిరుపతిని రాజకీయంగా కోల్పోయామని వారికి చెబుతున్నాను. దానిగూర్చిగాక కొన్ని గ్రామాలను గూర్చి వాదు పట్టు పట్టవచ్చు. అవినయమైన ఉద్రేకంగాని, పౌరుషంగాని పనిలేదు."

### సరిహద్దులు

"ఎంత శాస్త్రోక్తంగా విభజన సాగించినా మానవస్వభావం వ్యాప్తి చెందడమే. విభజనఅయినా ఈసరిహద్దులు ఉండకతప్పదు. ఒకప్రాంతం నుంచి మరోప్రాంతానికి ప్రజ వస్తూ పోతూ ఉండకతప్పదు ఎవ్వరూ ఎవ్వరినీ ఆపలేరు. అట్టి సౌకర్యాలు నిషేధించి ప్రయోజనంలేదు.

'తిరుపతి మిత్రులకు విద్దూరంగా తోచవచ్చు. వారిది చాలా పురాతనమైన కుటుంబం ప్రభుత్వంలోవారు. అద్వైతంలో భక్తిప్రపత్తికి చెందిన విశిష్టాద్వైత మతతత్వమునకు చెందిన వారు మాపూర్వులు. శ్రీ రామానుజుల వారు అవతరించడానికి పూర్వమే మా వాళ్లు 50 కుటుంబాలవాళ్లు ఈక్షేత్రానికి అంటిపెట్టుకొని ఉన్నారు. నల్లాన్ చక్రవర్తులవారి తిరుమలన్ అని ఇప్పటికీ మాపూర్వులు ఉండిన స్థలం మొన్న అచ్చట పెద్దలు చూపించారు. ఇప్పుడు దాని స్వాములు లేరు. అది మాదిన లేదు. తిరుపతినిగూర్చి మనం ఆందోళనపడవద్దు."

### విభజన

ఈ విభజన తృప్తితో, దుర్భావం లేకుండా పరస్పర స్నేహంతో జరగాలని కోరుతున్నాను. పరస్పర సహాయముతో జరుపుకుందాము క్రమంగా, తొందరలేకుండా వ్యవహారం చేసుకుందాము. సరిహద్దు సంఘం ఇప్పుడు కూడదని నాస్వంత అభిప్రాయం. సరిహద్దు గ్రామాలవారికి భాషావ్యత్యాసం తెలియదు.

ఒణ్ణు, రెణ్ణు అంటే తెనుగు అనుకుంటాడు. ఒకటి, రెండూ అంటే తమిళం అనుకుంటాడు. రెండు ప్రభుత్వాలు ఏర్పడ్డాక ప్రశాంతంగా పరిష్కరించుకోవచ్చు. ఇది నా స్వంత అభిప్రాయం. కేంద్రం గూడా అల్లా చెయ్యాలనీ ఆశిస్తున్నాను. కాని వారేమి చేస్తారో నేను చెప్పలేను.

### బాధ్యతే పంపకం

మనం ఆస్తులేమీ పంచుకోవడం లేదు. బాధ్యతనే పంచుకుంటున్నాము. అప్పులు పంచుకుంటున్నాము. ప్రజలకు సహాయకార్యాలు చేయడం మన విధ్యుక్తధర్మ నిర్వహణకు ప్రాంతాల పరిమితులను నిర్ణయించుకుంటున్నాము. నిల్వలా లేవు. ఇది చాలా వారాలు పట్టవచ్చు. నెలలు పట్టవచ్చు. ఇన్నాళ్లని చెప్పలేము. కాని శీఘ్రంగానే రాష్ట్ర విభజన జరుగుతుంది. నాపై అపప్రథలు రావడం నా జీవితంలో అలవాటు అయింది. అదినా దౌర్భాగ్యము. ఇప్పుడు ఉండే అనుమానాలు, కలతలు, ద్వేషాలు బుద్ధిపూర్వకమైనవి. అజ్ఞాన జనితమైనవి పోగలవని ఆశిస్తున్నాను. మనం ఇంకా కొన్నాళ్లు కలిసి ఉండాలి. కలసి పనిచేయాలి. అందువల్ల ప్రజల దుస్థితి నివారణకు మరి కొన్నాళ్లు కలిసి స్నేహంగా వ్యవహరిద్దాము."

అంతటితో స్పీకరు సభను మధ్యాహ్నం 3 గం.లకు వాయిదా వేశారు.

## అసెంబ్లీ ఉపఎన్నికలు

### కమ్యూనిస్టుపార్టీ వైఖరి

ఆంధ్రరాష్ట్ర సమస్యపై రాజీనామాలు ఇచ్చినందున ఖాళీలయిన స్థానములకు జరుగనున్న ఉపఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ పోటీ పెట్టకుండుటకు నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

# పంజాబు సరిహద్దులో పాక్ సాయుధ మూక దుశ్చర్య

### —భారతీయ పోలీసుల ప్రతిఘటన

ఫాజిల్కా. (ఇండియా-పాకిస్తాన్ సరిహద్దు), మార్చి 19: పాకిస్తానీ మిలిటరీ ప్లాటూన్ ఒకటి సరిహద్దున తగాదాలోవున్న సుక్షేత్రమైన 800 ఎకరాల క్షేత్రాన్ని స్వాధీనం చేసుకో ప్రయత్నించగా పంజాబు సాయుధ పోలీసులు ప్రతిఘటించారని నిన్న యిక్కడికి వార్త వచ్చింది. ఫలితంగా పాకిస్తానీలు ఈ క్షేత్రమును యథాపూర్వంగా వుంచడానికి సమ్మతించి వెళ్లిపోయారట.

ఈ క్షేత్ర సరిహద్దునది ఒడ్డునగల హుంజార్ గ్రామాన్ని ఆనుకొని, సులేమ్కింకీ హెడ్వర్క్సుకు చాపున వుంది. భారతీయ కిసాన్లు దానిని సాగు చేస్తున్నారు.

# నీరా సహకార సంఘాలు

## స్థాపనకు అనుమతించాలని రాయచోట తాలూకా మాజీ గీత పనివారి అభ్యర్థన

కడప, మార్చి 19: రాయచోటి తాలూకాలో నీరా వుత్పత్తికి అనుమతించాలనీ, సహకార సంఘాలు స్థాపించి మాజీగీతపనివారలకు జీవనోపాధి కల్పించాలనీ, గంజికేంద్రాలు కూడా నెలకొల్పాలని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తూ 14 వ తేదీన రాయచోటిలో జరిగిన మాజీ గీతపనివారల మహాసభలో తీర్మానించారు. శాసనసభ్యులు శ్రీ వై. ఆదినారాయణరెడ్డిగారు అధ్యక్షత వహించారు. సుమారు 200 మంది ప్రతినిధులు హాజరైనారు. శ్రీ కోశపురం వెంకటస్వామిగారు సభికులకు స్వాగతమిచ్చారు. శ్రీ టి. వి. యస్. రాఘవాచార్యులుగారు సభను ప్రారంభిస్తూ యీ మద్య నిషేధవిధానం వలన ప్రభుత్వానికి రు 17 కోట్లు ఆదాయం తగ్గడమే కాక అదనంగా రు 8 కోట్లు ఖర్చవుతున్నదనీ. గీత పనివారలను నిరుద్యోగానికి గురిచేసి వారికి యితర జీవనోపాధి కల్పించకుండా వూరుకోవడం ధర్మంకాదనీ, కనీసం నీరావుత్పత్తికి అనుమతించి సహకార సంఘాల ద్వారా బెల్లం అమ్మకానికి అనుమతి యివ్వాలని, శాసన సభ్యులు యీ విషయంలో ప్రభుత్వంతో సంప్రతించాలని కోరారు.

అధ్యక్షులు ప్రసంగిస్తూ యీ సూచనను బలపరిచారు. నీరా ఆరోగ్యకరమైనదనీ, పులికలుకాదనీ గీతపనివారల యిబ్బందులను విచారించక వారికి శిక్షలు విధించడం అక్రమమని, అన్నారు. సుండుపల్లిలో స్థానిక పంచాయతీ బోర్డువారు సహకార సంఘం స్థాపించినందుకు తమ సంతోషం వెలిబుచ్చుతూ అలాంటివి ఎక్కువగా స్థాపించాలని కోరారు. శ్రీయుతులు తిప్పారెడ్డి, సుబ్బరంగయ్య, శ్రీనివాసరావుగార్లుకూడా ప్రసంగించారు. అనంతరం రాయచోటి తాలూకా మాజీ గీతపనివారల సంఘాన్ని యీ దిగువ సభ్యులతో స్థాపించారు. అధ్యక్షులు శ్రీ పి. శ్రీరాములు, ఉపాధ్యక్షులు కె. వెంకటస్వామి, కార్యదర్శి సి. తిమ్మయ్య మరికొందరు సభ్యులు. (స్వ. వి.)

ఖర్గపూర్, మార్చి 18: ఆంధ్రా ఎథ్లెటిక్ క్లబ్బువారు, సంవత్సరాది దినమున పి. చలపతిరావుగారి అధ్యక్షతను ఫుట్ బాల్ ఎగ్జిబిషను మేచ్ ఏర్పాటు చేసిరి. ఆంధ్రాటీము, బెంగాలీ టీము ఆడారు. అందులో, ఆంధ్రా టీము 3 గోల్సుతో గెలుపొందెను. చలపతిరావుగారు బహుమతులు పంచారు.

## తిరుపతి దేవస్థానం మాజీ ఉద్యోగిపై కేసు

### సెషన్సుకు పంపుతూ మేజిస్ట్రేటు తీర్పు

తిరుపతి, మార్చి 18: తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ అటెండరు వి. లోకనాథన్ అనునతనిని ఐ. పి. సి. 408,467 సెక్షన్లక్రింద నేరస్థుడుగా భావించి, సెషన్సు విచారణకు పంపుతూ, తిరుపతి అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు, కె. వెంకట్రామయ్యగారు, నిన్న చంద్రగిరిలో తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ నేరారోపణ: 1949-50 సంll రంలో, నిందితుడు లోకనాథన్ దేవస్థానం కోశాధికారి సంతకమును ఫోర్జరీచేసి, భక్తులు వెంకటేశ్వరస్వామికి పంపిన మనియార్డర్లను తీసుకొనివాడుకొన్నాడని.

### జమీనులకు నష్టపరిహారం

గుంటూరుజిల్లాలో 'ప్రకటించబడిన' కొన్ని ఎస్టేట్లను 1361 వ ఫసలీకి మధ్య్య చెల్లించవలసిన కొన్ని మొత్తాలను ప్రభుత్వంతరఫున సెటిల్మెంట్ల డైరెక్టరు చిత్తూరు ఎస్టేట్లరద్దు ట్రిబ్యునలువద్ద జమకట్టారు. ఈ ఎస్టేట్ల పేరూ, జమకట్టిన మొత్తాలూ, వ్యవహారం జరిగినతేదీ వగైరా సమాచారం 1953 జనవరి 21 వ తేదీ ఫోర్టుసెయింటు జార్జిగెజటు 2 వ భాగం 187 వ పేజీలో ప్రకటించబడినది.

# గుంటూరు నీటిఎద్దడి

## ప్రభుత్వం వెంటనే నివారణ చర్యలకు పూనుకోవాలని కాళేశ్వరరావుగారి విజ్ఞప్తి

మదరాసు, మార్చి 20: "ఆంధ్రదేశంలో 2 వ ప్రధాన నగరం గుంటూరునుండి జనం నీళ్ళ యిబ్బందిచే వలసపోవలసి ఉండటం చాల విచారకరమైన విషయం. పి. డబ్ల్యు. డి. అధికార్లు ఈ వేసవిలో కృష్ణా కాల్వనుండి నీరు సప్లయి చేయకపోవుటచాల పొరపాటు. మంచినీటి సప్లయికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి" అని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేడు ఒక ప్రకటన చేశారు.

"విజయవాడ-గుంటూరుల మధ్య ఎలెక్ట్రిక్ ట్రయినులను నడుపుటకు ఇండియా ప్రభుత్వం వెంటనే చర్యతీసుకోవాలి. 18 మైళ్ళ దూరమే అయినందున వెంకటకృష్ణయ్యర్ కమిటీ సిఫార్సు చేసినట్లు రోడ్ బ్రిడ్జి నిర్మించినప్పుడు విజయవాడ - గుంటూరు పట్టణములు ఇటునుండి ఇటుఅటునుండి అటు పెరిగి అందమైన బ్రహ్మాండమైన మహానగరంగా అభివృద్ధి అవుతాయి. చరిత్రాత్మకమైన అమరావతి నగరము వలె కృష్ణానది దక్షిణతీరమున ఆంధ్రదేశంనడిబొడ్డున కొలదిసంవత్సరాల్లో నగరంఏర్పడి రాష్ట్రమునకు మహానగరం లేనిలోటు తీరుతుంది. ఇందు నిమిత్తం వెంటనే ముఖ్యంగా రెండు పనులుజరగాలి. అవి గుంటూరు నీటిసప్లయి స్కీము అమలుచేయుట, విజయవాడ వద్ద కృష్ణ నదిమీద రోడ్ బ్రిడ్జి నిర్మాణం, విజయవాడ-గుంటూరు మధ్య ఎలెక్ట్రిక్ ట్రయినులను నడుపుట.

# హైదరాబాదు నగరంలో నీరా దుకాణాలు: మంత్రి ప్రకటన

హైద్రాబాదు, మార్చి 19: నగరంలోని సారా దుకాణాలను నగరం వెలుపలకు తరలించే విషయం గురించి మాట్లాడుతూ, నీరా దుకాణాలు నెలకొల్పడానికి తాను అనుమతి ఇవ్వగలనని ఎక్సైజుశాఖమంత్రి కె. వెంకటరంగారెడ్డిగారు శాసన సభలో అన్నప్పుడు సభ్యులందరు గొల్లున నవ్వారు. నీరా వుత్పత్తి కేంద్రాలకు ప్రభుత్వం అనుమతి నివ్వగలదా అని పి. డి. యఫ్. సభ్యుడు జి. హనుమంతరావుగారు ప్రశ్నించగా అటువంటి కేంద్రాలకు అనుమతించమంటూ తనకు కొన్ని దరఖాస్తులు వచ్చినవనీ, నిస్సందేహంగా వాటికి అనుమతి నివ్వగలననీ మంత్రి వెంకటరంగారెడ్డిగారు అన్నారు. కాంగ్రెసు కార్యాలయమైన గాంధీభవనం ప్రక్కనే నీరా దుకాణం నెలకొల్పరాదా అని జి. హనుమంతరావుగారు తిరిగి ప్రశ్నించగా, పీపుల్సు డెమోక్రాటిక్ ఫ్రంటు కార్యాలయం ప్రక్కన అటువంటి దుకాణం నెలకొల్పడం సమంజసమని మంత్రి బదులు చెప్పారు. (స్వ. వి.)

## ఉప్పాలెంలో అగ్ని ప్రమాదం

బాపట్ల, మార్చి 20: పొంనేట తాలూకా ఉప్పాలెం గ్రామంలో 17 వ తేదీ రాత్రి అగ్నిప్రమాదంవల్ల 42 యిళ్లు పూర్తిగా తగులబడిపోయినవనీ, సుమారు 20 వేల రూ.ల నష్టం వాటిల్లినదనీ, కృషికార్ లోక్ పార్టీ కార్యదర్శి (బాపట్ల) టి. కృష్ణకేశవరాయలు గారు తెలుపుతున్నారు. ఇళ్లు కోల్పోయినవా రందరూ నిరుపేదలని ప్రభుత్వం తక్షణం సహాయపడాలని యీయన అర్థిస్తున్నారు.

## ఇందిరేశ్వరంలో

రామాపురం, మార్చి 18: కర్నూలు జిల్లా ఆత్మకూరు సిర్కా ఇందిరేశ్వరం గ్రామంలో, 12 వ తేదీ మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించి 60 కుటుంబాలు నిరాశ్రయమైనవనీ, 20 గడ్డి వాములు తగులబడిపోయినవనీ శివభావ్యంగారు వ్రాస్తున్నారు.

రాత్రికి అగ్నిమాపకదళం వచ్చి, మంటలు ఆర్పారు. కర్నూలమాపురం గ్రామస్థులు, మరాసలుదయం, నిరాశ్రయులకు అన్నదానం చేశారు. ఈ అగ్నిప్రమాదంవల్ల 66 వేల రూ.ల ఆస్తినష్టమైనట్లు అంచనా.

నిరాశ్రయులకు ప్రభుత్వం ద్రవ్య సహాయం చేయాలని, ఉచితంగా కలప సామాను తెచ్చుకోనిచ్చే అనుమతి యివ్వాలని, యీయన కోరుతున్నారు. ఆత్మకూరు గ్రామంలో అగ్ని మాపక యంత్రాన్ని పెట్టాలనికూడా యీయన కోరుతున్నారు.

# బందరులో ఇళ్లపన్నులు

## పదోవంతు అదనంగా వసూలు చేయడానికి కౌన్సిల్ నిర్ణయం

బందరు, మార్చి 18 : ఇంటిపన్నులు హెచ్చించరాదని వచ్చిన ఆక్షేపణలను నిరాకరిస్తూ, ఏప్రిల్ 1 వ తేదీ నుండి ఇంటిపన్నులను 10 నుండి 12% వరకు, ప్రొఫెషనల్ పన్ను (వృత్తి పన్ను) 3నుండి 4% వరకు అదనంగా వసూలు చేయుటకు, స్థానిక పురసాలక సంఘంవారు, 14 వ తేదీ సాయంకాలం, చైర్మన్ శ్రీ నరసింహారావు గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయించారు.

మునిసిపాలిటీ శాస్త్రుబళ్ళకు, పాకీ బళ్ళకు, మురికినీరు తీయుబళ్లకు ఎద్దులను, పాకీ వారికి కంట్రాక్టుగా యిచ్చుటమాని, ఏప్రిల్ 1 వ తేదీ నుండి మునిసిపాలిటీయే స్వంత ఎద్దులతో నిర్వహించాలని, శాశ్వతముగా ఎద్దుకొట్టములను ఏర్పాటు చేయుటకు ఒక కమిటీని నియమించారు.









# పెదరైతులకు మాత్రమే వాయిదాలపై పంపుసెట్లు

## అసెంబ్లీ బడ్జెట్ చర్చలో రాష్ట్రప్రభుత్వ వ్యవసాయ విధానంపై మంత్రి వివరణ

మద్రాసు, మార్చి 19 : నేడు అసెంబ్లీ స్పీకరు శ్రీ శివషణ్ముగంపిళ్లై అధ్యక్షతన సమావేశమై 1953-54 బడ్జెటుపై చర్చ కొనసాగించింది.

శ్రీ టి. ఆర్. కృష్ణఅయ్యర్, శ్రీ ఎ. సుబ్బరాజు, శ్రీ పళనిస్వామి, శ్రీ అరుణగిరి, శ్రీ ...

[ఈ సమయమున శ్రీ ఆర్. వి. స్వామినాథన్ గారు అధ్యక్ష స్థానమలంకరించారు.]

### వ్యవసాయవిధానం వివరణ

### కొల్లేరు ప్రాంతంలో కమ్యూనిటీ ప్రాజెక్టు

మాగంటి సీతారామ దాసుగారి విజ్ఞప్తి

మద్రాసు, మార్చి 18 : మాగంటి సీతారామదాసు ఎం. ఎల్. సి. గారు ఇట్లా వ్రాస్తున్నారు:

ఇండియా గవర్నమెంటువారు 53, 54 సం|| బడ్జెటు అంచనాలలో, 55 కమ్యూనిటీ ప్లానులు ఏర్పాటు చేయ నిశ్చయించినారు. మద్రాసు రాష్ట్రానికి 6 బ్లాకులు యివ్వదలచినట్లు మార్చి 3-వ గజట్టు గారి ప్రసంగంలో తెలియజేయ బడినది. యీ విషయమై మార్చి 10-వ మద్రాసు శాసనసభలో ...

... పశ్చిమ గోదావరిజిల్లా ప్రజల తరఫున కోరుచున్నాను. ఈ విషయమై రెండు జిల్లాల ప్రజలు ఎం. ఎల్. ఎలు. ఎమ్. ఎల్. సిలు. వెంటనే ప్రభుత్వమువారి వద్దకు రాయబారములు జరపవలసి నదిగా కూడా కోరుచున్నాను.

# తుంగభద్ర ప్రాజెక్టువల్ల సాగయ్యే భూములు

## మంత్రి చెన్నారెడ్డిగారి రేడియో ప్రసంగం

సికింద్రాబాదు, మార్చి 18 : తుంగభద్ర, గోదావరిడాముల నిర్మాణం పూర్తయితే సంస్థానంలో మరొక 15 లక్షల ఎకరాలభూమి సాగుకులభించ గలదని సంస్థానం సప్లయిశాఖ మంత్రి డాక్టరు ఎం. చెన్నారెడ్డి యీ వేళ రేడియో ప్రసంగంలో అన్నారు.

ఈ ప్రసంగంలో ఆయన యింకా యిలా అన్నారు:

"సంస్థానంలో కొత్త ప్రాజెక్టులుతవ్వించడానికి, పాతవాటిని మరమ్మతు చేయించడానికి ఈ యేడు సుమారు 50 లక్షల రూపాయలు ...

# మద్యనిషేధం అమలులో తొందరపాటు కూడదు

## ఆదాయం దాదాపు 10 కోట్లు తగ్గిపోతుందని హైద్రాబాద్ అసెంబ్లీలో ఎక్సైజుమంత్రి వివరణ

హైద్రాబాదు, మార్చి 19 : "సంస్థానంలో మద్యనిషేధం అమలుజరపడం నాకు ఇష్టమే. అయితే మద్యనిషేధంవల్ల సుమారు పదికోట్లరూపాయలఆదాయం తగ్గనున్నది. ఈ ఆదాయం మరొక విధంగా రాబట్టుకునే ఉపాయం కనిపించేవరకు హైద్రాబాదుసంస్థానంలో మద్యనిషేధం అమలు జరపాలనే విషయం ఆలోచించడంలో అర్థం కనిపించదు," అని ఎక్సైజు మంత్రి ... గారు ... అన్నారు.

... అవినీతి నిర్మూలనకు తమశాఖ తీసుకొన్న చర్యలను వివరిస్తూ మంత్రి వెంకటరంగారెడ్డిగారిలా అన్నారు:

"ప్రభుత్వ అనుమతిలేకుండా గీసిగీస్తున్న 9 లక్షలచెట్లు నిరుడు పట్టు కొనబడినవి. తత్ఫలితంగా 80 లక్షల రూపాయలు ఆదాయం వచ్చింది. ప్రభుత్వం తీసుకొన్న కఠినచర్యల ఫలితంగా యీ విషయంలో అవినీతి చాలావరకు తగ్గింది. ... ప్రభుత్వానికి రావలసినబాకీలను వసూలు చేయడంలో పెద్దకంట్రాక్టర్లపట్ల ప్రభుత్వం పక్షపాతవైఖరి అవలంబిస్తున్నదనే ఆరోపణ నిరాధారమైనది. ఈ విషయంలో ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నది. సుమారు 4 కోట్లరూపాయల బాకీలను ప్రభుత్వం వసూలు చేయవలసున్నది. త్వరలో వసూలుచేయగలమని ఆశిస్తున్నాను.

"అనుపులు, ఎక్సైజుశాఖలలో నైతిక విలువలకుస్తూలంగా ప్రమాదం తెచ్చే అవినీతి కొంతవున్నమాట నిజమే. మరి ఇతరవ్యవహారాలలో కూడా అవినీతి కలదు. ..."

# భద్రాచలంలో శ్రీరామ నవమి సన్నాహాలు

... సంస్థాన కార్మికమంత్రి జి. అన్నారావుగారు వివిధశాఖలచే యేర్పాటుచేయబడిన వస్తుప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేయనున్నారు. యాత్రికులకు పరిశుభ్రం చేయబడిన మంచినీళ్లు సప్లయిచేయడానికి పన్నాహాలు జరుగుతున్నవి. యాత్రికులకు గోమూత్రులలో ఉచిత భోజన సౌకర్యాలుకూడా యేర్పాటు చేయబడుతున్నవి.

హైద్రాబాదు రెవిన్యూ ... శ్రీ రామచంద్రరావు, కార్మికమంత్రి జి. అన్నారావుగారలు శ్రీరామనవమి ఉత్సవాలు చూడడానికి ఇక్కడికి వస్తారనుకొంటున్నారు. సీతాకళ్యాణం విశేషాలను ఎప్పటికప్పుడు రేడియోలో ప్రసారం చేసే విషయం గురించి రెవిన్యూ అధికారులు హైద్రాబాదు రేడియో కేంద్రం వారితో సంప్రతింపులుజరుపుతున్నట్లు తెలుస్తున్నది. ...

# హైద్రాబాదు వార్తలు

# అత్తోట గ్రామంలో

ప్రకటన

గుడివాడలో (కృష్ణా జిల్లా)

మా ఆంధ్ర దినపత్రిక, సచిత్ర వార, భారతి మాసపత్రికలను వారి పక్షాన హక్కులతో విక్రయించుటకు శ్రీ A. శేషగిరిరావు గారి స్థానే శ్రీమతి కోడూరు పుష్పవతమ్మ గారిని 18-3-1953 నుండి నియమించనైనది.

మేనేజరు, ఆంధ్రపత్రిక





వేలం నోటీసు

...

అమ్మకము

...

పాలూరు మునిసిపాలిటీ.

నోటీసు

...

వేలము ప్రకటన

...

# 'గ్రామాభ్యుదయానికి కృషిచేయండి'

## విద్యాలయ నిర్వాహకులకు, విద్యార్థులకు మద్రాసు గవర్నరు ఉద్బోధ

### నిడుబ్రోలు కళాశాల భవనాలకు శంకుస్థాపనోత్సవం: శ్రీ ప్రకాశ ప్రసంగం

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

నిడుబ్రోలు, మార్చి 19: "గ్రామముల పురోభివృద్ధికి కృషిచేయగల ఉత్తమపౌరులను విద్యాలయాలు తయారుచేయుట అవసరం. విద్యార్థులు తాము సంపాదించిన విజ్ఞానం, గ్రామసీమల సర్వతోముఖాభివృద్ధికి వినియోగించుట వారి కర్తవ్యం" అని మద్రాసు గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ ...

...

విజ్ఞానం అనునది బజారులో దుకాణాలలో అమ్మకానికి దొరికేది గాదు. మన వ్యక్తిత్వం ... విద్యార్థులు, విజ్ఞాన పిపాసులు, తమ దగ్గరకు విజ్ఞానార్జనకై వచ్చినవారికి విద్యాదానం చేసేవారు. ఆ రోజుల్లో వారికి వ్యవసాయం ముఖ్యవృత్తి. విద్యార్జన, విద్యాదానం వారు కాలక్షేపంగా చేసేవారు. ... మనం మరల మన వ్యవసాయంపై మన వృత్తిని కేంద్రీకరించాలి.

...

### గవర్నరు ప్రసంగం

ఈ సభలో ప్రసంగిస్తూ గవర్నరు శ్రీ ప్రకాశ యిలా చెప్పారు:

...

### గ్రామపురోభివృద్ధికి కృషి అవసరం

...

## శ్రీరాములు గ్రంథాలయానికి శంకుస్థాపనోత్సవం

### కాకర్ల గ్రామంలో

కొత్తగూడెం, మార్చి 16: ఇక్కడికి సమీపంలో వున్న కాకర్ల గ్రామంలో ... శ్రీరాములు గ్రంథాలయానికి శంకుస్థాపన ...

...

### ఉర్లాం గ్రామంలో భారతసంప్రదాయ సభలు

...

### స్టాలిన్ మృతి: చీరాల కౌన్సిల్ సంతాపం

చీరాల, మార్చి 19: మొన్న సాయంకాలం 4 గం॥ లకు స్థానిక పురపాలక సంఘ అసాధారణ సమావేశం, వైస్ చైర్మన్ శ్రీ ... అధ్యక్షతన జరిగినది. ...

# కేంద్ర ఉద్యోగుల జీతభత్యాలు: కమిటీ సిఫార్సులకు ఆమోదం

## ప్రజాసభలో ఆర్థికమంత్రి దేశముఖ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18: ...

...

## ఆంధ్ర వ్యాయామ కళాశాలకు విరాళాలు

### పంచాయితీలకు ప్రభుత్వ అనుమతి

విజయవాడ, మార్చి 19: ఆదాయంలో లోటు లేకుండా, తమ బడ్జెట్లలకు లోబడి వుండే విధంగా విరాళాలు ఇవ్వడానికి ప్రభుత్వంనుంచి సహాయం అందని పంచాయితీలు విజయవాడలోని ఆంధ్ర వ్యాయామ కళాశాలకు విరాళాలివ్వవచ్చునని మద్రాసు ప్రభుత్వం అనుమతి యిచ్చింది.

### సన్మాన సభ

విజయవాడ, మార్చి 18: విజయవాడ విజ్ఞాన సమితి అధ్యక్షులు శ్రీ ... సుబ్బరామశాస్త్రి గారు ...

...

### గవర్నరుగారిచే అక్షరాభ్యాసం

...

### గోపాలపురంలో గంజికేంద్రం

...

### మున్సిపల్ ఎన్నిక దరఖాస్తు త్రోసివేత

...

### గ్రామపారిశుద్ధ్య ప్రదర్శనం

...

### కొవ్వూరు ప్రతిభా రచయితల సంఘం

...

### ధ్వజ సంత ప్రతిష్ఠ

...

## వియత్పథంలో విమాన సంఘర్షణ

### టిటో గౌరవార్థం జరిగిన విన్యాసంలో ప్రమాదం

లండను, మార్చి 18: మార్షల్ టిటో కు గౌరవార్థం విన్యాసం జరుపుతున్న రాయల్ విమానదళానికి చెందిన రెండు విమానాలు ఢీకొట్టుకొని ఇద్దరు పైలట్లూ చనిపోయారు. అవి ఢీకొనడంతో ... టిటో చాలా భయాందోళనం ...

## బ్రిటిష్‌పాలన చిహ్నాలు

### వివరాలు సేకరించవలసిందిగా రాష్ట్రాలకు కేంద్రం తాఖీదు

న్యూఢిల్లీ, మార్చి 18: పశ్చిమ బెంగాల్, బొంబాయి, మద్రాసు రాష్ట్రాలలో బహిరంగ స్థలాలలో గల బ్రిటిష్ పరిపాలనా చిహ్నాల వివరాలను సేకరించ ...

...

## చైనా, సింహళాల వ్యాపార ఒడంబడిక

### మార్పులేమీ జరగవని విదేశాంగమంత్రి ప్రకటన

కొలంబో, మార్చి 18: ...

...

## దేశ బాపలలో మంత్రుల జవాబులు

### అసెంబ్లీ సభ్యుని సూచనపై ముఖ్యమంత్రి సలహా

...

### నందిపాడులో హత్య

...

(స్వ. వి.)

## కార్మిక యూనియన్ వార్షికోత్సవం

రాజమండ్రి, మార్చి 18: రాజమండ్రి టెక్స్టైల్ లేబరు యూనియన్ యొక్క ప్రథమ వార్షికోత్సవము 15 వ తేదీన శ్రీ ఎల్. యస్. బాలాజీదాస్ గారి అధ్యక్షతను జరిగినది. ... మిల్లు కార్మిక యూనియన్ కార్యకర్త శ్రీ ... వెంకట రెడ్డిగారు జండా ప్రతిష్ఠాపన చేశారు. ... యూనియన్ అధ్యక్షులు శ్రీ ... కొండనరావుగారు ప్రారంభోత్సవము చేశారు. కార్మికులకు సంబంధించిన జీవితములో యజమానులవల్ల కలుగుచున్న కష్టముల చర్చించి కొన్ని తీర్మానాలు చేశారు. (స్వ. వి.)

## బెంగుళూరులో ఉగాదిఉత్సవములు

బెంగుళూరులో, ఉగాది ఉత్సవములు, తెలుగు విజ్ఞానసమితి ఆధ్వర్యాన, శ్రీ ... థియేటరులో ఈ నెల 16 వ తేదీన జరిగినవి. ... అధ్యక్షులు శ్రీ ... భాస్కరయ్యగారు సభలకు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ జి. ఎస్. ... రావుగారు సమితి స్థాపనదగ్గరనుంచి జరిగిన, సమితి కార్యకలాపాలను ఆదర్శాలను కార్యదర్శి నివేదికలో వివరించారు.

శ్రీ ... వారి ... వ్యాఖ్యానము, ... నృత్యప్రదర్శనము, సమితి సభ్యుల "..." నాటకం, ... తెలుగు విద్యార్థులచే "..." నాటకం, ఈ సందర్భములో ప్రదర్శింపబడినవి. భాస్కరయ్యగారు, ఈ కార్యక్రమములలో పాల్గొనినవారికి బహుమతులను పంచిపెట్టారు. కార్యదర్శి వి. ఆర్. కె. గంగాధరంగారి వందన సమర్పణముతో కార్యక్రమం ముగిసింది.

# ప్రజా సోషలిస్టులు కోరిన చతుర్దశ సూత్రప్రణాళిక

## దేశ ఆర్థికాభ్యుదయానికి ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, మార్చి 19: కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ నెహ్రూకు తాము ప్రతిపాదించిన చతుర్దశ సూత్ర ప్రణాళికను శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఈవేళ ప్రకటనార్థం విడుదల చేశారు.

ఈ ప్రణాళికపట్ల పండిట్ నెహ్రూ ఎంతో సానుభూతి ప్రదర్శించారనీ, దేశం యింకా వేగవేగంగా పురోభివృద్ధి చెందాలనే తమ అభిప్రాయంతో ఆయన ఏకీభవించారనీ, కానైతే ప్రస్తుతదశలో ఒక నిర్దిష్టమైన కార్యక్రమంతో తమ క్రియా స్వాతంత్ర్యాన్ని పరిమితం చేసుకోవడానికి ఆయన అంగీకరించ లేదనీ, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వెల్లడిచేశారు.

పండిట్ నెహ్రూ తానూ, మనస్సులలో ఎటువంటి అరమరికా లేకుండా మిత్రభావంతో అన్యోన్యం అభిప్రాయాలు తీసుకున్నామనీ, పండిట్ నెహ్రూను మరో పనిమీద ఈరాత్రి తాను మళ్ళీ కలుసుకుంటాననీ, శ్రీ జయప్రకాశ్ తెలియజేశారు.

### కనీస కార్యక్రమం

ప్రజా సోషలిస్టుపార్టీ ప్రతిపాదించిన కనీస కార్యక్రమంలోని అంశాలు ఇవి:

ఒకటి, సమాజంలో మార్పులు లేకపోవడానికి ప్రతిబంధకంగావున్న సూత్రాలన్నిటినీ రాజ్యాంగం నుంచి తొలగించి వేయాలి. రాజ్యాంగంలో సంస్థానాధిపతులకు సివిల్ ఉద్యోగులకు ఇవ్వబడిన గారంటీలను ఉపసంహరించి వేయాలి. ఎగువసభలను రద్దు చేయాలి.

రెండు, పరిపాలనావ్యవస్థను ఆమూలాగ్రంగా సంస్కరించాలి; ముఖ్యంగా రాజకీయ అధికారాన్ని పరిపాలనాధికారాన్ని వికేంద్రీకరించాలి. న్యాయశాస్త్రాన్ని న్యాయవిచారణ విధానాన్ని సంస్కరించాలి. అవినీతిని లంచగొండితనాన్ని నిర్మూలించడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి.

మూడు, భాష, ఆర్థిక పొత్తువం, పరిపాలనా సౌలభ్యం, వీటిదృష్ట్యా రాష్ట్రాలను పునర్విభజించాలి. ఇందు నిమిత్తం త్వరలో పార్లమెంటరీ కమిషనను ఒకదానిని ఏర్పాటు చేయాలి. పరిపాలనా వ్యయం తగ్గించే నిమిత్తం ప్రత్యేకం ఏరాష్ట్రానికారాష్ట్రానికి కాని కొన్ని రాష్ట్రాలను కలిపి సమిష్టిగా గవర్నర్లను హైకోర్టులను పబ్లిక్ సర్వీస్ కమిషన్లను మొదలైన వాటిని ఏర్పాటు చేయాలి.

నాలుగు, సమాజంలో నుంచి ఆర్థిక దాస్యాన్ని అసమానత్వాన్ని తొలగించాలి. ఇందుకుగాను వ్యవసాయ భూమిని రైతాంగానికి న్యాయమైన నిష్పత్తిలో పంపకం చేయాలి; ఈ పంపకంలో ముఖ్యంగా భూమిలేని పేదరైతులకు కూలిజనానికి లాభించేటట్టు చూడాలి.

కవులుదారును భూస్వామి పొలంలోంచి వెళ్ళగొట్టకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. భూమి బహుమంది మధ్య పంపకమై చీలికలై పోకుండా నివారించాలి. భూస్వామ్య విధానాన్ని నిశ్శేషంగా నిర్మూలించి వేయాలి.

గ్రామప్రాంతాల ఆర్థిక వ్యవస్థ అంతా నిర్బంధ సహకార సంస్థల పరంగా నిర్వహించబడాలి. ప్రభుత్వం వ్యవసాయదారులకు ఈ సహకార సంస్థలద్వారానే సహాయం అందజేస్తు వుండాలి. భూమిశిస్తు మొదలైనవన్నీ ఈ సహకార సంస్థల ద్వారానే ప్రభుత్వం వసూలు చేయాలి. ప్రభుత్వం ఆ శిస్తులో కొంత భాగాన్ని ఈ సహకారసంస్థలకు యిచ్చివేయాలి.

అయిదు, బంజరు భూములను సాగులోకి తెచ్చి, సహకార సంస్థలద్వారా వాటిని రైతుకూలీలకు పంచిపెట్టాలి.

ఆరు, బ్యాంకులను ఇనూరెన్సు కంపెనీలను ప్రభుత్వం స్వాధీనపర్చుకొని స్వయంగా నిర్వహించాలి.

ఏడు, వ్యాపార వాణిజ్యాలనుకూడ క్రమంగా ప్రభుత్వ పరం చేయాలి.

ఎనిమిది, అన్నా పరిశ్రమలలో కొన్ని కొన్ని, యంత్రాగారాలను స్వాధీనపరుచుకొని ప్రభుత్వం స్వయంగా తానుగాని, కార్మికుల సంఘాల ద్వారాగాని కోఆపరేటివ్ ద్వారా గాని నడిపించాలి.

తొమ్మిది, ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని ఐక్యంగా సంఘటిత పరచాలి.

పది, బొగ్గుగనులవంటి యింకా ముఖ్యమైన యితర గనులను ప్రభుత్వం స్వాయత్తం చేసుకోవాలి.

పదకొండు, ప్రభుత్వ పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులకుకూడా ప్రాతినిధ్యం యివ్వాలి.

పన్నెండు, కుటీరపరిశ్రమలద్వారా ఏ వస్తువులను ఉత్పత్తి చేయాలో, పెద్ద పరిశ్రమలకు ఏయే వస్తువుల ఉత్పత్తిని కేటాయించాలో జాగ్రత్తగా ఆలోచించి, రెంటికీ మధ్య వాటాలను ఖచ్చితంగా నిర్ణయించాలి. కుటీర పరిశ్రమలకు తగినప్రోత్సాహం కల్పించాలి.

పదమూడు, ఆర్థిక సమానత్వం సాధించడానికి తోడ్పడేటట్టు [illegible] తగ్గించి వేయాలి.

పద్నాలుగు, [illegible] ఉత్పత్తిం పరిమాణం [illegible]

లి. ఈ కార్యక్రమాన్ని వివరిస్తూ, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మార్చి 4 వ తేదీన పండిట్ నెహ్రూకు ఒక ఉత్తరం వ్రాశారు. ఆయన ఆ ఉత్తరంలో, తాము వాస్తవిక దృక్పథంలేని గ్రాంథిక పరిజ్ఞానం మాత్రమే కలిగిన కేవల సిద్ధాంతులం కామనీ, తాము ప్రతిపాదించిన కార్యక్రమం సామ్యవాద లక్ష్యాలను శీఘ్రంగా చేరుకోవడానికి అనువైనట్టిదిన్నీ ఆచరణ సాధ్యమైనట్టిదిన్నీ అనడానికి సందేహం లేదనీ, తెలియజేశారు.

ప్రస్తుత ప్రభుత్వం గాంధీజీ సిద్ధాంతాలపట్ల ఆశయాలపట్ల నామమాత్రమైన ఆదరాన్ని మాత్రమే చూపుతున్నదని, ఆరోపించారు. భారతదేశం ఈ అయిదేళ్ళలో ఎంతో పురోభివృద్ధిని సాధించినట్లు విదేశాలవారు చేస్తున్న ప్రశంసలను మనం అక్షరాలా యథార్థంగా భావించకూడదనీ, మన ప్రస్తుత పరిస్థితినిగూర్చి మనకు తెలిసినంత స్పష్టంగా యితరులకు తెలియడానికి అవకాశం లేదనీ, ఆయన ఆ లేఖలో స్పష్టం చేశారు.

ప్రజా సోషలిస్టుపార్టీతో సహకరించవలసిన అగత్యం కాంగ్రెసుకు లేకపోయినా, దేశక్షేమం ఆలోచించి పండిట్ నెహ్రూ ఇట్టి ఉదారమైన ప్రతిపాదనను చేసినందుకు ఆయనను అభినందించారు.

### తన వైఖరి వివరిస్తూ జయప్రకాశ్‌కు నెహ్రూ లేఖ

న్యూఢిల్లీ, మార్చి 19: జయప్రకాశ్ నారాయణ్‌గారు మార్చి 4 వ తేదీన వ్రాసిన లేఖకు పండిట్ నెహ్రూ ప్రత్యుత్తరం వ్రాస్తూ, కనీస కార్యక్రమంలోని అంశాలన్నీ కూడా దేనికిదాన్ని విడివిడిగా ఆలోచించి చూస్తే నిరాక్షేపణీయమైనవిగానే కన్పిస్తున్నాయనీ, కాని ఈ కార్యక్రమాన్ని అక్షరాలా తాము అవలంబిస్తామని హామీ యివ్వడం కాంగ్రెసు అధ్యక్షుడుగా గాని ప్రధాన మంత్రిగా గాని తనకు సాధ్యంగాదనీ తెలియజేశారు. ఇట్టి నిర్దిష్టమైన కార్యక్రమాలతో తమ క్రియా స్వాతంత్ర్యాన్ని శాశ్వతంగా పరిమితం చేసుకోవడం కన్నా, ఎడతెగని సంప్రతింపులు జరుపుకుంటూ ఏ సమస్య వచ్చినప్పుడు ఆ సమస్యను సంయుక్తంగా పరిష్కరించడానికి కృషిచేస్తూ వుండటం గౌరవప్రదమైన పనిగా కన్పిస్తున్నదని, పండిట్ నెహ్రూ తమ ప్రత్యుత్తరంలో సూచించారు.

నెహ్రూ ప్రత్యుత్తరం సారాంశం ఇది:- మార్చి 4 వ తేదీన గయనుంచి మీరు వ్రాసిన ఉత్తరం చదివితే, మన ఉభయుల దృక్పథాలకు ఎంతో సాన్నిహిత్యం వున్నట్టు స్పష్టం అవుతోంది. అయితే అల్ప విషయాలలో కొంత మతభేదం ఉండటంలో ఆశ్చర్యం లేదు. ఏది ఎలా మారినా, సోషలిజం యొక్క లక్ష్యాలూ ఆశయాలూ మాత్రం స్థిరమైనవనీ, ఆర్థిక సాంఘిక సమానత్వం, ప్రజలందరికీ స్వాతంత్ర్యం అభ్యుదయం ఇవే సోషలిజం సాధించదలచిన లక్ష్యాలని, మీ లేఖలో మీరు నిర్వచించారు. వివేకవంతులెవరూ ఈ నిర్వచనాన్ని కాదనరు. ఈ లక్ష్యాలను నిరాకరించరు; కాని వచ్చిన చిక్కల్లా ఎక్కడంటే, ఈ లక్ష్యాలను సాధించడానికి ఏమార్గాలను అనుసరించాలి అన్న దగ్గర వస్తోంది. మనకున్న అంగబలాన్ని ఎలా వినియోగించాలి? ముందు చేయవలసినపని ఏమిటి? తర్వాత చేయవలసిన పని ఏమిటి? అనేది నిర్ణయించుకోవటంలో భేదాలు వస్తున్నాయి. ఈ సమస్యలన్నీ జాగ్రత్తగా ఆలోచించిన మీదటే ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికను తయారుచేసింది. ఈ [illegible] ఈ ప్రణాళికలో అవసరాన్నిబట్టి అనుభవాన్నిబట్టి ఏవైనా మార్పు చేర్పులు కొన్ని చేసినప్పటికీ, దాని స్వరూపం చాలవరకు యథాతథంగానే నిలిచి వుంటుంది. ఇక ప్రజాసామాన్యంలో ఉత్సాహోద్రేకం నిర్మాణాత్మకమైనకృషి తగినంతగా కన్పించడం లేదనే మీ అభిప్రాయంతో నేనుకూడా ఏకీభవిస్తాను. అయితే ఈ విషయాలను గూర్చిన వాదోపవాదాలతో కాలక్షేపం చేయటం కాలాన్ని వృథా చేయడమే అవుతుంది. ఎందుకంటే [illegible] వున్నచోట వాదాలు అనవసరం.

ప్రజాసోషలిస్టుపార్టీకి కాంగ్రెసుకు మధ్యసహకారాన్ని నెలకొల్పాలని నేను ఇప్పుడు మీకు ప్రతిపాదన చేయడానికి బహిర్ పరిస్థితులలో వచ్చినమార్పు ఏదీ కారణం కాదు. వచ్చే అయిదు లేక పది సంవత్సరాలకాలం భారతదేశం చరిత్రలో అత్యంత ప్రాముఖ్యం వహించబోతున్నది. కేవలం తగినంత వేగంగా అభివృద్ధి చెందటంలేదనే విచారంతో నేను [illegible] కాను, అందుచేతనే నేను మీ సహకారాన్ని సహాయాన్ని అర్థిస్తున్నాను.

కాంగ్రెసు ప్రజాసోషలిస్టు పార్టీలు పరస్పరం సహకరించుకోవటం అవసరం అనే దృష్టితో ఉభయులకు [illegible] బడాలనీ, క్రమంగా ఈ సహకారం [illegible] నా ఆశయం. ఏక నిర్దిష్టమైన కార్యక్రమంతో పరస్పరం బంధించుకోవటం కన్నా స్వచ్ఛందంగా సహజంగానే ఆ అనుబంధం యేర్పడాలని కోరుతున్నాను. కాబట్టి ప్రస్తుతం ఈసంప్రతింపులను విరమించడమే యుక్తమని మీరు వెల్లడించిన అభిప్రాయంతో నేనుకూడా ఏకీభవిస్తున్నాను.

మనం ఎడతెగని ఒకరినొకరు కలుసుకొని అనేక సమస్యలనుగురించి అన్యోన్యం సంప్రతింపులు జరుపుకుంటూ సహకార సమన్వయాలను సాధించడానికి నిరంతరంగా కృషి చేయగలమని ఆశిస్తున్నాను. మీ సహాయంతో పాటు కృపలానీజీ, నరేంద్రదేవ్ గారల సహాయాన్ని కూడా అర్థిస్తున్నాను."

# జయప్రకాశ్ వివరణ

[1 వ పేజీ తరువాయి]

కామన్వెల్తులో ఇండియా సభ్యత్వం వహించడాన్ని సమర్థిస్తూ పండిట్ నెహ్రూ పార్లమెంటులో మొన్న చేసిన ప్రసంగం, తర్కం దృష్ట్యా పరిశీలిస్తే, సంతృప్తికరంగానే వుండగాని ప్రజాసోషలిస్టు పార్టీ ఈ విషయంలో తన పూర్వస్థితిని మార్చుకోదని జయప్రకాశ్ తెలియజేశారు.

## జవాహర్-జైప్రకాశ్ సంప్రతింపులపై అశోక్ మెహతా వ్యాఖ్య

బనస్థా, మార్చి 18: ప్రజాసోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి అశోక మెహతా నెడిక్కడ జవాహర్-జైప్రకాశ్ సంప్రతింపులపై వచ్చిన వార్తలను పురస్కరించుకొని, "ఎప్పటికి మల్లేనే ఇప్పుడుకూడా ఏమైనా చేయవలసింది నెహ్రూయే" నన్నారు. కొన్ని ప్రశ్నలకు ప్రత్యుత్తరాలిస్తూ ఇలా అన్నారు: కాంగ్రెస్ కార్యక్రమంపై సహకారం అనే మాటే లేదు. కాకపోతే అయిదేండ్లనాడు మేము చేసిన పని చేయవలసిన అవసరమే వుండేదికాదు. ఉభయులకు సమ్మతిమైన విస్పష్ట కార్యక్రమం ఆధారంగానే సహకారం సాధ్యం. లిఖిత పూర్వకమైన ఒడంబడిక వుండాలి. నిజానికి మేము విస్పష్టమైన ప్రతిపాదనలు చేశాము. వాటినీ, అమలుచేసే విధానాలనూ గురించి చర్చలు జరపవచ్చు. అయితే ఖచ్చితమైన ఏకీభావం వుంటేనేగాని సహకారం అసాధ్యం. 'స్థూలమైన లేదా అనిర్దిష్టమైన సమాధానం' అనే మాటకు అర్థం లేదు.

## నీలం సంజీవరెడ్డిగారు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఈ నెల 24 తేదీన బయలుదేరి ఢిల్లీ వెడుతారు.

# చిత్తూరు జిల్లాలో అధికాహారోత్పత్తి

చిత్తూరు, మార్చి 19: కలెక్టరు కార్యాలయములో మొన్న జిల్లాకలెక్టరు శ్రీ ప్రభాకర రావుగారి అధ్యక్షతన జిల్లా అధికాహారోత్పత్తి సంఘ సమావేశం జరిగినది. కలెక్టరుగారు నివేదిక చదివారు. పిదప చెరువులు, కాల్వలు, మరమ్మతు విషయమై సత్వర చర్యలు తీసుకోవాలనీ హాజరైన యింజనీర్లను కలెక్టరుగారు కోరారు. వ్యవసాయ శాఖాధికారి శ్రీ శివస్వామి మాట్లాడుతూ జపాన్ వరిసాగు విధానం చిత్తూరు, చంద్రగిరి తాలూకాలలోని 10 గ్రామాలలో 50 ఎకరాల భూమిలో అమలుజరపటానికి నిర్ణయం జరిగినదని అన్నారు. క్షామ నివారణ కార్యక్రమాలు చురుకుగా సాగించేందుకు శ్రీ తిమ్మారెడ్డి గారు కొన్ని సూచనలిచ్చారు.

## 'విద్యార్థులు క్రమశిక్షణ నలవర్చుకోవాలి'

బందరు, మార్చి 19: ప్రభుత్వ ట్రెయినింగు పాఠశాల బహుమతుల ప్రదానసభ 13 వ తేదీన తూ. కృ. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ నాగేశ్వర రావుగారి అధ్యక్షతన జరిగినది. ప్రధానోపాధ్యాయులు నివేదిక చదివారు. శ్రీ దేవరకొండ సత్యనారాయణ మూర్తిగారు ప్రసంగిస్తూ విద్యార్థులు క్రమశిక్షణ నలవర్చుకోవాలనీ, అందుకు ట్రెయినింగు విద్యార్థులు ఎంతో కృషిచేయాలనీ అన్నారు.

అధ్యక్షులు ప్రసంగిస్తూ యీ సూచనను అందరు పాటించాలని కోరారు. పిదప బుర్రకథ వినోద ప్రదర్శనము జరిగినది.

## సంస్కృతభాషా ప్రచారిణీ సభ

చిత్తూరు, మార్చి 16: సంస్కృత భాషా ప్రచారిణీ సభ సర్వసభ్య సమావేశం ఈనెల ప్రారంభంలో ఇక్కడ జరిగింది. మద్రాసు, తిరుచిరాపల్లి, ఆరణి, సేలం, నాగపట్నం, రాజమండ్రి, గుంటూరు, బందరు మొదలైన ప్రాంతాలనుంచి పలువురు ప్రతినిధులు హాజరైనారు. సభకు లక్షమంది ప్రతినిధులను, లక్ష రూపాయల మూలధనాన్ని చేకూర్చడానికి సభికులు నిర్ణయించారు. జిల్లాజడ్జి పి. రామకృష్ణయ్యర్ గారు సమావేశానికి అధ్యక్షత వహించారు. డా|| కే. సి. వరదాచార్యులు ఎం. ఏ. పి. హెచ్. డి. గారు సంస్కృత భాష అమరత్వాన్ని గురించి ఉపన్యసించారు. సభతోలూకు పాఠ్యపుస్తక నిర్ణాయక సంఘం కూడా ఇదే సందర్భంలో సమావేశమై పాఠ్యపుస్తకాలలో కొన్ని మార్పులు కూర్పులు చేసింది. (ఓ. వి.)

# రేడియో

## ఆదివారం మార్చి 22 వ తేదీ

### విజయవాడ

ఉ|| 7 తెలుగున వా|| 7-15 మద్రాసు (బి) వలె, 7-30 మద్రాసు (ఎ) వలె, 8 అంగ్లమున వా||.

మ|| 1 మద్రాసు వలె, 1-30 మద్రాసు (ఎ) వలె, 1-40 హిందీలో వా|| 1-50 తెలుగున వా|| 4 బొమ్మరిల్లు.

సా|| 5-30 కందికుప్ప రామారావు: వీణ, 5-50 తెంపిళ్ల సత్యనారాయణ (గాత్రం), 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం, 6-15 గీతావళి: బూరుగుల రామమూర్తి (గాత్రం), 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 భజన్, 7-45 వాద్యబృందం, 8 తెంపిళ్ల సత్యనారాయణ, (గాత్రం), 8-30 కందికుప్ప రామారావు: వీణ, 9 అంగ్లమున వా|| 9-15 గీతావళి: బూరుగుల రామమూర్తి.

### మద్రాసు (ఎ)

ఉ|| 7 సాధ్వకతం, 7-15 తమిళమున వా|| 7-30 ఉదయగానము (రి), 8 అంగ్లమున వా||.

మ|| 1 పి. గౌరి (గాత్రం), 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వా|| 1-50 కున్నకుడి వెంకటరామ అయ్యర్ (రి), 2 తమిళమున వా|| 2-30 గీతికా గుచ్ఛం, 3 కలకొడ్ ఎస్. రామనారాయణ్ అయ్యర్, 4 శనిపిళ (మళయాళ రూపకం). 4-15 గొద్ద కన్నీరు (కన్నడ నాటిక), 4-30 పాశ్చాత్య సంగీతము (రి),

సా|| 5-30 పి. రమాపతి (గాత్రం) 6 అంగ్లమున వా|| స్థానిక ప్రకటనలు వాతావరణం 6 కోముట్టిల్ శాంతకుమారి (గాత్రం) 6-45 టి. ఎ. సంబంధమూర్తి (గాత్రం) 7-15 తమిళమున వా|| 7-30 గీతమంజరి (రి) 7-45 వేణుగోపాలరెడ్డి ముఖవీణ 8 మద్రాసు (బి) వలె 8-50 కాన్సర్ (వైద్యప్రసంగం) (అంగ్లం) 9-45 పాశ్చాత్యసంగీతం.

### మద్రాసు (బి)

ఉ|| 7 తెలుగున వా|| 7-15 మునిరి సుబ్రహ్మణ్యఅయ్యర్ (రి) 7-30 పిల్లల కార్యక్రమం (తమిళం) 8 మద్రాసు (ఎ) వలె.

మ|| 1 మద్రాసు (ఎ) వలె 1-30 అంగ్లమున వా|| 1-40 లలితా వెంకటరామన్ (రి) 1-50 తెలుగున వా|| 2 వేణువు నిలయవిద్వాంసుడు 2-15 ఆటవిడుపు 3 మద్రాసు (ఎ) వలె 4 ఎం. యస్. సుబ్బలక్ష్మి (రి) 4-30 మద్రాసు (ఎ) వలె.

సా|| 5-30 మద్రాసు (ఎ) వలె 6-10 వీణ వయొలిన్ (గ) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మద్రాసు(ఎ)వలె 7-45 శ్రోతల ఉత్తరాలు (తమిళం) 8 పి. లీల (గాత్రం) 8-30 వెలూర్ ఆర్. కె. శ్రీరాములు వయొలిన్, 8-50 మద్రాసు (ఎ) వలె. 9-15 కలకొడ్ ఎస్. మహాదేవన్ (గాత్రం). 9-45 పి. వసంత కృష్ణకుమార్ (రి) 10 శ్రోతలు కోరినపాటలు (రి).

### హైదరాబాదు

ఉ|| 7 తెలుగున వార్తలు, 7-15 వి. ఆర్. ధనం, (గాత్రం), 7.45 సయకబస్సు, 8 అంగ్లమున వార్తలు, 8.15 హిందీలో వార్తలు, 8-30 భజన్, 8-40 కుమారి సిన్హా: ఖయాల్ జాన్‌పురి, 9 నూర్జహాన్ బేగమ్: తుమ్రీ, ఘజల్, 9-15 బాల వినోదం, 9.45 సంగీత శిక్షణ, 10 పిల్లల కార్యక్రమం,

మ|| 12-30 మిలేజులేగా సే (రి) 12-50 మరాఠీలో కార్యక్రమం, 1 స్త్రీ సంసార్, 1-30 రామసామ సంకీర్తనం, 1-40 నాదస్వరం, 1-50 తెలుగున వార్తలు.

సా|| 5-30 మరాఠీలో కార్యక్రమం, 6 నూర్జహాన్ బేగం: తుమ్రీ, 6-10 స్థానిక ప్రకటనలు, 6-15 కుమారి పి స్తీ: ఖయాల్ ధింపలాస్, 6-35 గీత్, 6-45 గ్రామసీమ, 7 తెలుగునవార్తలు, 7-15 గ్రామసీమ, 7-45 కన్నడమున వార్తలు. 8 ఉర్దూలో వార్తలు, 8-15 నూర్జహాన్ బేగం, దాద్రా ఘజల్, 8-30 ఎ. ఆర్. ధనం (గాత్రం), 9 అంగ్లమున వార్తలు, 9.15 నూర్జహాన్ బేగం: తుమ్రీ, దాద్రా, ఘజల్, 9 శంకర రావు, బన్సారి, కాఫీ, 9-50 కుమార పిస్నే: ఖయాల్ భాగేశ్వరి.

# మదరాసు ధరలు

మదరాసు, మార్చి 19:

**బంగారు-వెండి నెటిమధ్యాహ్నం**

| | | |
|---|---|---|
| 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డుబొమ్మ సేల్సుటాక్సుతో సహా | రు. | 56-2-0 |
| పెట్లాబంగారు తులం | రు. | 86-4-0 |
| మూస బంగారు | రు. | 85-0-0 |
| సీమవెండి తులం100 కి రెడి | | 162-0-0 |

**వేరుశనగ:**

(581 పౌ|| 1-కి ఎప్పుకోస్తా గిడ్డంగులు మెషిన్- సేల్సుటాక్సుతో సహా)

| | | |
|---|---|---|
| కొత్త పరుపు | రు. | 196-197 |
| వేరుశనగనూనె ఎప్పుపిల్లర్ టిలో 3% (500పౌ.) రెడి చిల్లరధర | రు. | 408-410 |
| లెంకాయనూనె (87½ పౌనులు గల) అంబుమాగ్గు | రు. | 83-12-9 |
| ఎం. ఎస్. బ్రాండ్ డబ్బా | | 83-12-9 |
| ఎవరెస్టు | ,, రు. | 88-8-9 |
| నీలం లోటస్ స్వాన్ బ్రాండ్ 87½పౌ. | రు. | 25-8-9 |

**ఆముదం**

| | | |
|---|---|---|
| 500 పౌనులు గల బారువ ఒకటికి తిరుపత్తూరు | రు. | 340-0-0 |

**పంచదార**

| | |
|---|---|
| పారీ ఉయ్యూరు హాస్పేట్ సీతానగరం పిఠాపురం | రు. 86-8-9-87-0-9 |



Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.